నవతెలంగాణ
మహబూబ్‌నగర్
ఆదివారం | జూన్ 09, 2024 | www.navatelangana.com

మురికి నీరు నిల్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

• మున్సిపల్ చైర్మన్ అనంత కుమార్ గౌడ్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో వరద నీరు మురికి నీరు నిలువ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ తెలిపారు. శనివారం 41 వార్డ్ రజకు మజీద్, 12వ వార్డు హనుమాన్ పుర లో పర్యటించారు. ఈసందర్భంగా మున్సిపల్ సిబ్బందికి కార్మికులకు తగు సూచనలు చేశారు ..వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో మున్సిపల్ సిబ్బంది ప్రతిరోజూ వాడల్లో పర్యటించి ఎక్కడైతే మురికి నీరు ఉంటుందో దాని అక్కడి నుంచి తొలగించే మార్గాలు



అన్వయించి నిరంతరం పనిచేయాలని తెలిపారు. మున్సిపల్ కౌన్సిలర్లు రవీందర్ రెడ్డి,అజిత్ అలీ, ఓమర్ తదితరులు పాల్గొన్నారు.

10 నుంచి ఇంటర్ సప్లమెంటరీ అనుబంధ పరీక్షలు :డీఐఈఓ

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ జిల్లాలోని ఇంటర్మీడియేట్ కళాశాలల్లో ఈ నెల 10 నుండి 12 వ తేదీ వరకు ఇంటర్ సప్లమెంటరీ అనుబంధ పరీక్షలు నిర్వహించనున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డా. శ్రీధర్ సుమన్ శనివారం ఒక ప్రకటనలో తెలియజేసారు. సంబంధిత పరీక్ష వివరాలు తెలియజేసారు. ఇంటర్ బోర్డు షెడ్యూల్ ప్రకారం ప్రథమ సం.వార్షిక పరీక్షల్లో గైర్హాజరైన, అనుత్తీర్ణులైన విద్యార్థులకు ఈ సప్లమెంటరీ పరీక్ష ఉంటుందని ఈ నెల 10న సోమవారం ఇంగ్లీష్ ప్రాక్టికల్స్ సబ్జెక్టుకు, 11 వతేదీ మంగళవారం పర్యావరణ విద్య, 12 వ తేదీ బుధవారం న నైతిక విలువలు, మానవత పరీక్ష (రెండవ సం. విద్యార్థులకు మాత్రమే) నిర్వహించబడును. ఈ పరీక్షలకు అర్హులైన విద్యార్థుల జాబితాలు సంబంధిత కళాశాలల లాగిన్లలో అందుబాటులో ఉన్నాయన్నారు.ఈ పరీక్షలకుగాను జిల్లా వ్యాప్తంగా ఇంగ్లీష్ ప్రాక్టికల్స్ కు 363 మంది, పర్యావరణ విద్యకు117 , నైతికత, మానవ విలువల పరీక్ష కు 7 మంది విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు. అన్ని కళాశాలల విద్యార్థులకు సకాలంలో సమాచారాన్ని అందించి పరీక్ష నిర్వహించాలని ప్రిన్సిపాళ్లను ఆదేశించారు.

మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

•ఎస్ డబ్ల్యూఎఫ్ఆర్‌టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వీరాంజనేయులు



నవతెలంగాణ- జడ్చర్ల

మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల ను పర్మి నెంట్ చేయాలి ఎస్‌డబ్ల్యూ ఎఫ్‌ఆర్టీసీ రాష్ట్ర అధ్యక్షుడు వీరాంజ నేయులు,తెలంగాణ మున్సిపల్ వర్కర్స్అండ్ ఎంప్లాయిస్ యూని యన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా భవిష్యత్తు కార్యాచరణ లో భాగంగా మున్సిపల్ పట్టణ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కృష్ణ అధ్యక్షతన, సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం జిల్లా పరిషత్ బాలుర పాఠశాల లో జడ్చర్లలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్‌డబ్ల్యూఎఫ్ఆర్టీసీ రాష్ట్ర అధ్యక్షుడు వీరాంజనేయులు రాష్ట్ర సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్ ,జిల్లా మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు ఆకుల వెంకటేష్ మాట్లాడుతూ పెరుగుతున్న నిత్యావసరాలకు అనుగుణంగా కార్మికులకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలన్నారు.జూన్ 11 తేదీ నుంచి 15వ తేదీ వరకు కమిషనర్లకు, స్థానిక సమస్యలపై వినతి పత్రాలు ఇవ్వాలని తెలిపారు.జూన్ 16,17,ఎంపీలకు,ఎమ్మెల్యేలకు, కనీస వేతనం అమలు చేయుటకు 26 వేల రూపాయల కోసం వినతి పత్రాలు ఇవ్వాలన్నారు.జూన్ 18,22 నుండి స్థానిక ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు ఇవ్వాలని,జూన్ 26వ తేదీన కలెక్టరేట్ ముందల ధర్నా చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల సీఐటీయూ నాయకులు తెలుగు సత్తయ్య, భాగీకృష్ణ, పట్టణ కమిటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు,కోశాధికారి, మహేష్, కేశవులు, విజయకుమార్, విద్యాసాగర్, ఫిట్టర్ యాదయ్య ఎలక్ట్రీషన్ కరీమ్, కార్మికురాలు అలివేలు, యాదమ్మ,,భారతి,అనురాధ, అరుణ,స్వరూప,చంద్రకళ,నాగసాల యాదమ్మ,, శివలీల,, కార్మికులు పాల్గొన్నారు.

వీఆర్ఏ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలి



నవ తెలంగాణ మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వీఆర్ఏల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని వీఆర్ఏల సంఘం ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షులు ఎన్ గోవిందు డిమాండ్ చేశారు. శనివారం వీఆర్ఏ సమస్యల మీద ఉమ్మడి జిల్లా విస్తృతస్థాయి సమావేశం జిల్లా కేంద్రంలో జరిగింది. ఈ సమావేశానికి ఉమ్మడి జిల్లాల నుండి మండల అధ్యక్షులు కార్యదర్శులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా గౌరవ అధ్యక్షులు ఎన్ గోవిందు మాట్లాడుతూ 2023 ఆగస్టు నుండి రిటైర్మెంట్ అయిన వీఆర్ఏలను మాతృ సంస్థ అయిన కొనసాగించాలని వారన్నారు జూనియర్ అసిస్టెంట్గా ఇరిగేషన్ డిపార్ట్మెంట్ కు మిషన్ భగీరథ డిపార్ట్మెంట్కు మున్సిపాలిటీకి లస్కర్లుగా నియమించడం జరిగింది. అందులో చాలా మంది వీఆర్ఏలకు అన్యాయం జరిగిందని ఆయన ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం వీఆర్ఏ సమస్యల మీద కమిటీ వేసింది కమిటీ వెంటనే చొరవలు తీసుకొని సమస్యను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. వీఆర్ఏల వయసు 55 సంవత్సరాల నుండి 61 సంవత్సరంలో ఉన్న వారి స్థానంలో వారి వారసులకు ఉద్యోగం ఇవ్వాలన్నారు. 11 2011 నుండి నేటి వరకు మరణించిన విఆర్ఏ స్థానంలో వారి వారసులకు ఎలాంటి షరతులు లేకుండా ఉద్యోగం ఇవ్వాలన్నారు. వీఆర్ఏలుగా పనిచేస్తామని కోరుతున్న వారికి అందరికీ మాతృ సంస్థ అయినా రెవెన్యూ శాఖలోని కొనసాగించాలని తెలిపారు.కార్యక్రమంలో టిఎఫ్‌టి యు జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్,నాయకులు ఎం విజయభాస్కర్ ,గద్వాల జిల్లా నుండి అంజిలయ్య ,వెంకటయ్య ,వనపర్తి జిల్లా నుండి బాలకృష్ణ, రాజశేఖర్ ,గద్వాల జిల్లా నుండి రాజు, శివ, మహబూబ్నగర్ జిల్లా నుండి వెంకటయ్య, వెంకటేష్, నాగర్కర్నూల్ జిల్లా నుండి రాములు, లక్ష్మయ్య కావలి లక్ష్మి ,ఆశన్న, పర్వతాలు, సత్తయ్య, మధు, కృష్ణంరాజు పాల్గొన్నారు .

కొనసాగుతున్న బడిబాట



నవతెలంగాణ-గండీడ్

మండలంలో మూడవరోజు ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా శనివారం సాలార్ నగర్,ఆయా గ్రామాల ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యాలలో జోరుగా కొనసాగుతోంది.ఈ మేరకు ఆయా గ్రామాల్లో అవగాహన కల్పిస్తూ బడిబాట నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ.'అందరికి విద్య - ప్రభుత్వ బాధ్యత' అనే ఆలోచనతో ప్రతీ గ్రామం లో ప్రభుత్వ పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగిందని, పిల్లల ఉజ్వల భవిష్యత్తు కొరకై తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించడానికి పిల్లల తల్లితండ్రులు వెనకాడవద్దన్నారు.ప్రభుత్వ బడుల్లో అమ్మానాన్నలను మరిపించి, స్నేహితులను తలపించే విధంగా అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యాబోధన,ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం తో పాటు ఉచిత స్కూల్ యూనిఫామ్ లను అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించి, తమ పిల్లల భవిషత్తుకు బంగారు బాటలు వెయ్యాలని వారు కోరారు. అనంతరం పాఠశాల ప్రత్యేకతలతో కూడిన కరదీపికలను పాఠశాల ఉపాధ్యాయులు విడుదల చేసి విద్యార్థుల తల్లిదండ్రులకు అందజేశారు. బడిబాట కార్యక్రమం ఈ నెల 6నుండి 19 వరకు కొనసాగుతుందన్నారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, సిబ్బంది,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

మండల నాయకుల పరామర్శ

నవతెలంగాణ-గండీడ్

మండలంలోని కప్లాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సీనియర్ నాయకులు ముశ్రీఫా ఆశన్న గతవారం రోజుల క్రితం అనారోగ్యంతో హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స అనంతరం ఇంటికి వచ్చిన సందర్భంగా శనివారం మండల నాయకులు పార్టీలకు అతీతంగా పరామర్శించి ఆరోగ్యం పరంగా జాగ్రత్తగా ఉండాలని మనోధైర్యం అందించారు.కార్యక్రమంలోమాజీ జడ్పీటీసీ జంగళ్ళలక్ష్మి వెంకటయ్య,మాజీ ఎంపీటీసీ కుందేటి కిష్టన్న, సీనియర్ నాయకుడుమల్కయ్య,జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు బోరు కృష్ణయ్య మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు గుండాలచెన్నయ్య, కొండాపూర్ చెన్నప్ప హస్నాబాద్ వెంకటయ్య వెన్నచేడ్అంజిలయ్య,ముశ్రీఫా నర్సింలు రంగారెడ్డిపల్లి వివేకానంద,సల్కర్ పెట్ నాగరాజు ఏర్పుల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

వరికి ధర బారం

• నిలువునా ముంచుతున్న వ్యాపారులు
• క్వింటాలుపై రూ. 400 అదనంగా వసూలు
• మృగశిర ఆరంబంలో నారుమల్లను తయారు చేస్తున్న రైతులు
• ఎరువులు, విత్తనాలకు కృత్రికమ కొరత సృష్టిస్తున్న వ్యాపారులు
• వరదలు వస్తేనే వరి సాగు ఊపందుకునే అవకాశం

రోహిణి దాటి మృగశిర కార్తీ మాసం వచ్చింది. వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఖరీఫ్ సాగుపై రైతులు దృష్టి సారించారు. ఆరుమల్లు సిద్ధం చేయడానికి సిద్ధమౌతున్న తరుణంలో వ్యాపారులు విత్తనాలకు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు.దీంతో రైతులు అధిక ధరలకు వరి విత్తనాలు కొనుగోలు చేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. 20 కిలోల ప్యాకెట్‌పై 100 రూపాయలు అధికంగా తీసుకుంటున్నారు. మార్కెట్‌లో కృత్రిమ కొరత సృష్టించి ధరలు పెంచుతూ.. రైతులను నిలువునా ముంచుతున్నారని రైతు సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

జిల్లాలో పత్తి తర్వాత అధికంగా వరి పంటను సాగు చేస్తారు.వరదలు వస్తే...ఇప్పటికే నారుమళ్ల వేసేవారు. మృగశిరలో నారుమల్లు వేస్తే... లాబదాయకమైన దిగుబడి వస్తుందని రైతుల నమ్మకం.వారం రోజులుగా జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఇప్పటికే పత్తి విత్తనాలు సాగు చేశారు. ఇక వరిసాగుపై రైతులు దృష్టి సారించారు. ఎకరాకు వరి విత్తనాలు 20 కేజీలు అవసరముంటుంది. గతంలో 20 కేజీల బస్తా విత్తనాలకు రూ. 900లకు అమ్మేవారు. ఈసారి ఒక బస్తా రూ. వెయ్యిలకు పెంచారు. క్వింటాలుకు నాలుగు వందలకు పెంచి అమ్మకాలు చేస్తున్నారు.కనక పూజిత, ఆర్ఎన్ఆర్- 54408, సీతామహాలక్ష్మి, లీడర్, సౌభాగ్య, తెలంగాణ సోనా వంటి సన్న రకాలను వ్యాపారులు అమ్ముతున్నారు. గతం కంటే ఈసారి క్వింటాలుకు రూ. 400 అధికంగా అమ్ముతున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నియంత్రణ కొరవడటంతో వ్యాపారులు విత్తనాలను ఇష్టానుసారంగా అమ్ముతున్నారనే విమర్శలొచ్చాయి.గతంలో సహకార సంఘాల ద్వారా రాయితీ విత్తనాలు అమ్మేవారు. గత మూడేళ్లుగా సహకార సంఘాల నుండి పూర్తి స్థాయిలో విత్తనాలు సరఫరా చేయడం లేదు. దీంతో డీలర్ల దగ్గర నుండి కొనుగోలు చేయడం తప్పని సరి అయ్యింది.



ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 9.25 లక్షల ఎకరాలలో వరి పంటలు సాగు చేస్తారు. కొయిల్‌సాగర్, జూరాల, సప్తసముద్రాలు, కెఎల్ఐ పరిధిలో అధికంగా సాగు చేస్తారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో 3,25675 ఎకరాలు, వనపర్తి జిల్లాలో 2,34786 ఎకరాలు గద్వాల జిల్లాలో 245789 ఎకరాలు మరో లక్ష 25 వేల ఎకరాలు మహబూబ్‌నగర్,నారాయణపేట జిల్లాలో సాగవుతోంది. మొత్తం 9,32,050 ఎకరాలలో వరి పంట సాగవుతోంది. ఎకరాకు 20 కిలోల వరి విత్తనాల చొప్పున మొత్తం ఎకరాలకు కోటీ86 లక్షల 41 వేయ్యి కేజీల విత్తనాలు అవసరం ఉంటుంది. దీంతో ఉమ్మడి జిల్లాలో రూ. 9 కోట్లకు పైగా రైతులపై భారం పడుతోంది. పెరిగిన విత్తనాల ధరల వల్ల వరి సాగు కష్టంగా మారింది. ఒకో విత్తన సంచికి రూ. 100 పెంచితే... సాగుకు బారం పెరిగి రైతులు అప్పుల్లో కూరుకపోయే అవకాశాలు ఉన్నాయని రైతులు తెలిపారు. అధికారులు మాత్రమే నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరి స్తున్నారని ఆరోపించారు.ఇప్పటికైనా మార్కెట్‌లో సరిపడా విత్తనాలు ఉండేలా చూసి అధిక ధరలను నియంత్రణ చేయాలని రైతు సంఘాలు కోరారు.

రాయితీ విత్తనాలను సరఫరా చేయాలి

రాష్ట్ర ప్రభుత్వం వరి విత్తన రాయితీలను సరఫరా చేయాలి.మార్కెట్‌లో వరి విత్తనాలను అందుబాటులో ఉండాలి. ముఖ్యంగా విత్తన కొరత లేకుండా చూడాలి. సన్న రకం విత్తనాలు అందుబాటులో ఉండి విత్తనాల ధరలు నియంత్రణలో ఉండేలా చూడాలి.

హస్నద్దీన్ రైతు ,సడిగడ్డ తెలకపల్లి మండలం, నాగర్‌కర్నూల్ జిల్లా

మేలు రకం వంగడాలను అందుబాటులో ఉంచాలి

సన్నరకం వరి వంగడాలను రైతులకు అందుబాటులో ఉంచాలి.ముఖ్యంగా గత ఏడాది కంటే ఈసారి 20 కేజీలకు రూ.100 పెంచారు. సహకార సంఘాల ద్వారా మేలైనా విత్తనాలను సరఫరా చేసేలా చూడాలి. ఖరీఫ్‌లో వేసే విత్తనాలన

చింతకాయల వెంకటేష్, గుంతకోడూరు, తాడూరు మండలం నాగర్‌కర్నూల్ జిల్లా

10న రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

• వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి .జగన్

నవతెలంగాణ- జడ్చర్ల

జూన్ 10 న జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి .జగన్ అన్నారు. కూలీల సమస్యల పరిష్కారం కోసం జూన్ 10 న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరగనున్న రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని జడ్చర్ల మండలంలోని ఆలూర్, కిష్టం పల్లి ,చర్లపల్లి. మాచారం గ్రామాలలో ఉపాధి కేంద్రాలను పర్యటించి ఉపాధి కూలీలతో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జడ్చర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సుకు సంబంధించిన కరపత్రాలను ఉపాధి కూలీలతో ఆవిష్కరించారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి జగన్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉపాధి కూలీలు కోటి 20 లక్షల మందికి పైగా పేర్లు నమోదు చేసుకున్నారు అందుకని డిమాండ్ చేశారు. కనుగుణంగా కూలీలందరికీ ఉపాధి పని కల్పించడం లేదు కేంద్ర ప్రభుత్వం మాత్రం గ్రామాల్లో 20 పనులు మాత్రమే చేపట్టాలని చెబుతున్నది ప్రభుత్వం కూలీలపై పనిభారం మోపుతూ కొలతలను రెండింతలు పెంచింది కేటాయించిన కొలతలను పూర్తి చేస్తేనే 300 రూపాయలు వేతనం ఇస్తామని కఠినమైన నిబంధనలతో పనిచేస్తూ కూలీల శ్రమ దోపిడీకి ప్రభుత్వం పునుకుంటుందన్నారు. అట్టి కొలతలను రద్దు చేయాన్నారు. రోజువారీగా 6 గంటల పని కల్పిస్తూ 600 రూపాయలు వేతనం ఇవ్వాలి 200 రోజులు పని దినాలు కల్పించాలన్నారు. పనితో పాటు వారం వారం వేతనాలు చెల్లించాలి ఒకవేళ పని కల్పించని సందర్భంలో నిరుద్యోగ భృతి చెల్లించాలని, జాబ్ కార్డు కోరిన ప్రతి కార్మికుడికి జాబ్ కార్డులు ఇవ్వాలని, పని ప్రదేశంలో నీళ్ల ,టెంట్ ఓఆర్ఎస్ ప్యాకెట్స్ మెడికల్ కిట్ చిన్నపిల్లల సంరక్షణకు ఆయాను నియమించి, దాంతోపాటు పనిముట్లు పలుగు ,పారా ,తట్టలు ఇవ్వాలన్నారు. గడ్డపార సానాకు 150 రూపాయల నుండి 250 రూపాయలు ఖర్చువుతుందన్నారు. గ్రామాల్లో సుదూర ప్రాంతాల్లో నుంచి 5 కిలోమీటర్లకు పైగా వెళ్లి పనులు



చేస్తున్నారని, పే స్లిప్పులు ఇవ్వడం లేదన్నారు. గ్రామపంచాయతీ ల ద్వారా మంచినీళ్ల ఇవ్వాలని నిబంధన ఉన్నప్పటికీ ఎక్కువ గ్రామాల్లో నీళ్ల సౌకర్యం కల్పించడం లేదు మేట్ల వ్యవస్థ రద్దు చేశారు. అట్టి దానిని పునరుద్ధరించాలి అదేవిధంగా మేట్ల కు ట్రైనింగ్ ఇవ్వాలన్నారు. నర్సరీలో పనిచేస్తున్న వాచర్సను పర్మనెంట్ గా నియమించాలని తెలిపారు. వారికి గుర్తింపు కార్డులిచ్చి సీనియర్ మేట్ ల ను ఫీల్డ్ అసిస్టెంట్లుగా గుర్తించాలని కోరారు. ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి 26 వేల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ రాష్ట్ర సదస్సుకు ఉపాధి కూలీలు, మేట్లు వాచర్స్ ,ఫీల్డ్ అసిస్టెంట్లు అధిక సంఖ్యలో పాల్గొని రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నర్సింలు ,బాలచంద్రయ్య, యాదయ్య ,శివ నీల ,మంగమ్మ ,అలివేల, లలిత, కమలమ్మ ,పద్మ ,సమంత కురుమమ్మ, మల్లేష్ ,సత్యమ్మ, భీమమ్మ, చంద్రమ్మ పాల్గొన్నారు.

టీచర్స్ సమస్యలను పరిష్కరించాలని ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షునికి వినతి

నవతెలంగాణ వనపర్తి రూరల్

షాద్నగర్ కల్వకుర్తికి 11 మండలాల చెందిన ప్రభుత్వ టీచర్స్ తమ సమస్యలపై ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లాల చిన్నారెడ్డికి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ బదిలీలు పదోన్నతుల్లో షాద్నగర్ కల్వకుర్తి నియోజకవర్గం 11 మండలాలకు చెందిన మీకు అన్యాయం జరుగుతుందని ఈ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని 11 మండలాలను రంగారెడ్డి జిల్లాలో విలీనం చేశారని టీచర్స్ ల బదిలీలు పదోన్నతుల నుంచి రంగారెడ్డి జిల్లాను మినహాయించడం వల్ల అన్యాయం జరుగుతుందని టీచర్స్ ఆవేదన వ్యక్తం చేశారు ఈ సమస్యపై ఉన్నత స్థాయిలో చర్చిస్తానని చిన్నారెడ్డి వారికి భరోసాను ఇచ్చారు.



ముచ్చటగా ....మూడోసారి

• నిరుద్యోగుల లక్ష్యం ఈసారైనా నెరవేరేనా ?
• జిల్లాలో 15199 మంది పరీక్షలకు హాజరు
• నేడు గ్రూప్ 1 - ప్రిలిమినరీ పరీక్ష
• ఏర్పాట్లు పూర్తి

నీళ్లు ,నిధులు ,నియామకాల కోసం 60 ఏళ్ల సుదీర్ఘ పోరాటం... సొంత రాష్ట్రంలో 10 ఏండ్లుగా నెరవేరుని నిరుద్యోగుల లక్ష్యం. ఆస్తులు అమ్మి,, అప్పులు చేసి కుటుంబ సభ్యులకు దూరంగా కోచింగ్ కేంద్రాలలో అభ్యర్థులు. ఉద్యమ పార్టీ పాలనలోనే పేపర్ల లీకేజీలు అభ్యర్థుల ఆత్మహత్యలు. తెలంగాణ ఇచ్చినమని చెప్పుకునే పార్టీ పాలనలో మొదటిసారి గ్రూప్ 1 ప్రిలిమరి పరీక్షలు. అభ్యర్థులకు అధికారులు పలు సూచనలు ...జాగ్రత్తలు. ఆదివారం జరిగే పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసిన అధికారులు చేప్తున్నారు.

నవతెలంగాణ- మహబూబ్ నగర్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతానికి నీళ్లు నిధులు నియామకాలలో అన్యాయం జరుగుతుందని 1969లో ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం ప్రారంభమైంది. అనేకమంది నిరుద్యోగులు విద్యార్థుల బలిదానాలతో రాజకీయ పార్టీల ఎత్తుగడలతో సుదీర్ఘకాలం ప్రత్యేక రాష్ట్రం కల నెరవేరింది. 2014 జూన్ 2 వ తేదీన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ఈనెల 2 వ తేదీతో 10 ఏళ్లు పూర్తి చేసుకున్నది.ఉద్యమ పార్టీ పాలనలో గ్రూప్ 1 ప్రిలిమరి పరీక్షలు రెండుసార్లు లీకేజీకి గురైంది. ప్రభుత్వ ఉద్యోగం సాధించడంలో పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన వారే లక్ష్యంగా పెట్టుకొని చదువుతారు. 10శాతం ఉన్నత కుటుంబాల నుంచి మాత్రమే ఈ పోటీ పరీక్షలకు సిద్ధమవడం గమనార్హం. అభ్యర్థుల తల్లిదండ్రులు ఉన్న ఆస్తులను అమ్మి, మిత్రులకు అప్పులు తెచ్చి కుటుంబాలకు దూరంగా పటన ప్రాంతాలలో హాస్టలు అద్దె రూములలో పెట్టి లక్షల రూపాయలు ఖర్చుపెట్టి పరీక్షలకు పంపిస్తున్నారు. నిరుద్యోగుల లక్ష్యం నెరవేరకుండా పాలక ప్రభుత్వాల పరిపాలనలో సిద్ధ సుత్తి లేకపోవడంతో ఇప్పటికే మొదటిసారి పరీక్షలు లీక్ కావడం రెండోవసారి పరీక్ష నిర్వహణలో అనేక లోపాలను గుర్తించిన తెలంగాణ న్యాయస్థానం పరీక్షను రద్దు చేసిన విషయం అందరికీ తెలిసిందే. మహబూబ్ నగర్ జిల్లాలో ఏర్పాటు చేసిన 36 పరీక్ష కేంద్రాలలో 15,199 నిరుద్యోగ అభ్యర్థులు పరీక్షలు రాస్తున్నారు.

పరీక్షలకు ఏర్పాట్లు : జూన్ 9 న నిర్వహించనున్న గ్రూపు-1 ప్రిలిమినరీ పరీక్షకు జిల్లాలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్



జి.రవినాయక్ తెలిపారు. అభ్యర్థులు జూన్ 9 న ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఓ.ఎం.ఆర్ విధానం లో గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షలు రాయాల్సి ఉంటుంది. పరీక్ష కోసం జిల్లాలో మొత్తం 36 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షలు రాసే అభ్యర్థులకు ఎలాంటి ఆసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకున్నారు. పరీక్ష కేంద్రాల పరిధిలో 144 వ సెక్షన్ అమల్లో ఉంటున్నట్లు పోలీస్ శాఖ అధికారులు తెలిపారు. పరీక్ష కేంద్రాలకు 3 కిలో మీటర్ల పరిధిలో జిరాక్స్ కేంద్రాలను మూసి వేసేందుకు ఇప్పటికే చర్యలు చేపట్టారు. కేంద్రాలలో బందోబస్తు తోపాటు, పరీక్ష కేంద్రాల్లోకి అభ్యర్థులు వెళ్లే ముందు తనిఖీచేయడం, అలాగే మహిళా అభ్యర్థుల తనిఖీకి మహిళా సిబ్బందిని నియమించారు. అనుమతించిన వారు తప్ప పరీక్ష కేంద్రాలలో ఇతరులకు అనుమతి లేదని అధికారులు వెల్లడించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా అన్ని కేంద్రాల వద్ద ప్రాథమిక చికిత్సకు వైద్య సిబ్బందినీ అందుబాటులో ఉంచారు. మున్సిపాలిటీ ద్వారా పరిశుభ్రత కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. అభ్యర్థులకు సౌకర్యం కోసం ఆర్టీసీ ద్వారా అవసరమైనన్ని బస్సులను నడపనున్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా పరీక్ష కేంద్రాలలో నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకున్నారు.

అభ్యర్థులకు ముఖ్యమైన సూచనలు

అభ్యర్థులు ఉదయం 10 గంటల లోపే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి. 10 తర్వాత వస్తే పరీక్ష కేంద్రంలోకి అనుమతించడం జరగదని అధికారులు స్పష్టం చేస్తున్నారు. పరీక్ష కేంద్రంలోకి ఎలాంటి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించారు. పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ కు మాత్రమే మొబైల్ ఫోన్ అనుమతి ఉంటుంది. అభ్యర్థులు బ్లాక్/ బ్లూ పాయింట్ పెన్,లేటెస్ట్ ఒరిజినల్ పాస్ పార్ట్ సైజ్ ఫోటో అతికించిన హాల్ టికెట్,ప్రభుత్వం జారీ చేసిన వ్యాలిడ్ ఒరిజినల్ ఫోటో ఐ.డి.కార్డ్ మాత్రమే తీసుకొని రావాలని తెలుపుతున్నారు. అభ్యర్థి ప్రింటేడ్ ఫోటో గ్రాఫ్,సంతకం ఉన్న హాల్ టికెట్ మాత్రమే వ్యాలిడ్ గా పరిగణించడం తీసుకుంటున్నారు. లేజర్ ప్రింటర్,కలర్ ప్రింటర్ ద్వారా సైజు పేపర్ పై ప్రింట్ చేసిన హాల్ టికెట్,హాల్ టికెట్ పై సూచించిన స్థానం లో పాస్ పోర్ట్ సైజ్ ఫోటో ప్రింటెడ్ హాల్ టికెట్ పై అంటించి పరీక్ష కేంద్రం కు తీసుకు రావాలి. లేసి చో అభ్యర్థి దరఖాస్తు తిరస్కరణ కు గురవుతుందని తెలిపారు. అభ్యర్థులు బూట్లు కాకుండా చెప్పులు మాత్రమే వేసుకోని రావాలని తెలుపుతున్నారు. పరీక్ష పూర్తయ్యేంతవరకు అభ్యర్థులు పరీక్ష కేంద్రం బయటికి వెళ్ళనివ్వరు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక మార్పులు చేసి మొదటిసారిగా నిర్వహిస్తున్న పరీక్షలు ఎలాంటి తప్పులు జరగకుండా అభ్యర్థుల లక్ష్యం నెరవేరే విధంగా ఉండాలని అందరూ కోరుకుంటున్నారు.

లోయర్ జూరాల ప్రాజెక్టులో దొంగతనం

నవతెలంగాణ -ఆత్మకూరు



ఆత్మకూరు పట్టణ సమీపంలో గల లోయర్ జూరాల ప్రాజెక్టు నందు వస్తువుల దొంగతనం జరిగిందని ,సంబంధిత సిబ్బంది ఫిర్యాదు మేరకు ఆత్మకూరు పోలీసులు శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా స్థానిక ఎస్సై నరేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. ప్రాజెక్టు అసిస్టెంట్ ఇంజనీర్ వెంకటేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం జూన్ 7వ తేదీ ఉదయం స్టోరేజ్ గోదాం తెరవడానికి వెళ్లి చూడగా తాళం పగలగొట్టబడి ఉన్నది, ఇట్టి విషయం ఉన్నతాధికారులు డీఎంకి తెలియజేసినట్లు తెలిపారు. డీఎం ,సెక్యూరిటీ సిబ్బంది అందరూ కలిసి గోదామును పరిశీలించగా ,అందులో 14 రకాల వస్తువులు వాటి విలువ 95,000 ఉండవచ్చునని ఫిర్యాదులు పేర్కొన్నారు.జూన్ 6వ తేదీ రాత్రి ఇట్టి దొంగతనం జరిగి ఉండవచ్చునని భావిస్తూ స్థానిక ఎస్సై గారికి శనివారం ఫిర్యాదు ఇవ్వడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

జులై 7న వరంగల్ కవాతు జయప్రదం చేయాలి

- జిల్లా నాయకులు దండు శ్రీనివాసులు

నవ తెలంగాణ -ఆత్మకూరు



జూలై 7న ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా వరంగల్ జిల్లాలో మాదిగల ఆత్మగౌరవ కవాతును జయప్రదం చేయాలని జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు దండు శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కవాతు మాదిగల ఆత్మగౌరవానికి ప్రతికగా ,ప్రతి ఒక్క మాదిగ చూడాలని, లక్షలాది మంది మాదిగలు ఈ కవాతుకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఇటి కార్యక్రమంలో ఆత్మకూరు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కృష్ణ మాదిగ ,ఉపాధ్యక్షులు మొగలన్న పాల్గొన్నారు.

పెబ్బేరులో గృహజ్యోతి కరెంటు జీరో బిల్ ప్రారంభం



నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు మున్సిపాలిటీలో గృహ జ్యోతి కార్యక్రమం శనివారం ప్రారంభమైంది. పెబ్బేరులోని 10 వార్డులో విద్యుత్ సిబ్బంది వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్ విద్యుత్ గృహ మీటర్ నంబర్ రీడింగ్ స్కాన్ చేశారు.గృహ జ్యోతి ఉచిత కరంటు జీరో బిల్ వచ్చింది. ఎలక్షన్ కోడ్ ముగించడంతో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 హామీలలో గృహ జ్యోతి పథకం పెబ్బేరు మున్సిపాలిటీలో జీరో కరంటు బిల్ అమల్లోకి రావడంతో మున్సిపాలిటీ ప్రజలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే మెఘారెడ్డికి హర్ష వ్యక్తం చేశారు.

కాల్వలో శవం లభ్యం

నవతెలంగాణ- వనపర్తి రూరల్



వనపర్తి జిల్లా కొత్తకోట మండలం ఆమడబాకుల రేణిగుంట కాల్వలో శనివారం శవం కనిపించింది. మృతుడు మతిస్థిమితం లేని వనపర్తికి చెందిన మహమ్మద్ ఇస్మాయిల్ గా స్థానికులు గుర్తించారు. ఘటన స్థలికి చేరుకున్న పోలీసులు శవాన్ని స్వాధీనం చేసుకొని పంచనామా నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



నవతెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని గాంధీనగర్ 20వ వార్డులో మల్లెల వెంకటయ్య మరణించారు. విషయాన్ని వనపర్తి ఎమ్మెల్యే తూడీ మెఘా రెడ్డికి మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య సమాచారం తెలుపగా అతని కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు మురళి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ఆ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

పాలిటెక్నిక్ మైదానంలో నీటి నిల్వలు తొలగించండి

- అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్



నవతెలంగాణ- వనపర్తి

వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానం చిన్న చిత్తడి వానకే నీరు నిలచి వాకింగ్ చేయడానికి వీలు లేకుండా తయారైందని, నీటి నిల్వలను తొలగించి మైదానాన్ని జిల్లా ప్రజలకు అందుబాటులోకి తేవాలని అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇంతకుముందు భారీ వర్షాలు వచ్చినా ఒక్క చినుకు నీరు నిలువ ఉండేది కాదన్నారు. కానీ ఒక అక్రమార్కుడు మట్టి దందా చేస్తూ రోడ్డు ఎర్త్ వర్క్ ను కాంట్రాక్టర్ కు కాకుండా తానే చేసి లక్షల్లో డబ్బులు బిల్ చేసుకున్నాడని, దానితో కాంట్రాక్టర్ రోడ్డు వేసినా ఫలితం లేకుండా పోయిందని పేర్కొన్నాడు. దీనికి బాధ్యత అధికారులు వహించాలని, అక్కడ నిలిచిన నీరు నిలవడానికి అవినీతి కారణమని ఐక్యవేదిక పేర్కొంటుందని తెలిపారు. కనుక జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే వెంటనే దీనిపై స్పందించి చర్యలు తీసుకోవాలని అఖిల పక్ష ఐక్యవేదిక డిమాండ్ చేస్తుందని తెలిపారు. అలాగే 8 నెలల క్రితం భవనానికి 22 కోట్ల నిధులు వచ్చినా పనులు కాకపోవడంతో భవనానికి ప్రమాదం ఏర్పడుతుందని, వెంటనే టెండర్లు వేసి పనులు ప్రారంభించి భవనాన్ని కాపాడాలని ఐక్యవేదిక కోరుతుందన్నారు.

జిల్లా శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎన్.ఆంజనేయులు.

నవ తెలంగాణ- వనపర్తి

ఈనెల 10, 11తేదీలలో పానగల్ మండలం తెల్లరాళ్లపల్లి గ్రామంలో డీవైఎఫ్ఐ వనపర్తి జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.జిల్లా స్థాయి శిక్షణా తరగతులకు జిల్లా నలు మూలల నుంచి యువతీ, యువకులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

10న సదస్సును జయప్రదం చేయాలి : వ్యకాస

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. అజయ్



నవతెలంగాణ- అమరచింత

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ద్వారా పనిచేస్తున్న ఉపాధి కూలీల సమస్యలపై ఈనెల 10న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. అజయ్ తెలిపారు. శనివారం అమరచింత మున్సిపాలిటీ లోని జీఎస్ భవన్ ఆవరణలో రాష్ట్ర సదస్సుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేస్తూ ఆయన మాట్లాడారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలు-సవాళ్లు అనే అంశంపై అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి వెంకట్ ప్రసంగిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, కేరళ ఎంపీ శివదాసం ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. తెలంగాణలో 54 లక్షల ఉపాధి జాబుకార్డుల గాను కోటి 24 లక్షల మంది ఉపాధి హామీ పనులు చేస్తున్నారని అజయ్ వివరించారు. ప్రతి గ్రామంలో 20 పనులు మాత్రమే చేయాలని కేంద్ర ప్రభుత్వం నిబంధనలను ఉన్నావని తెలిపారు. ఉపాధి హామీ చట్టంలో అనేక సవరణలు తెచ్చి పనులను కుదించారని ఆయన ఆందోళన చెందారు. ఉపాధి హామీలు కేంద్ర ప్రభుత్వం విధించిన నిబంధనలను సవరించాలని ఆయన డిమాండ్ చేశారు. పని ప్రదేశంలో రోజుకు రెండుసార్లు ఫోటో క్యాప్చర్ అమలును తొలగించాలని కోరారు. ప్రతి జాబ్ కార్డు కలిగిన కుటుంబానికి ఏడాదికి 200 పని దినాలు కల్పించాలని, కొలతలతో నిమిత్తం లేకుండా రోజుకు 600 రూపాయలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. పని ప్రదేశంలో కూలీలకు మంచినీటి సౌకర్యం, ఓఆర్ఎస్ ప్యాకెట్స్ మెడికల్ కిట్టు పిల్లల సంరక్షణకు ఆయాను నియమించాలని కోరారు. ఉపాధి కూలీలకు పనిముట్లు పలుగు, పారా, తట్టా, బుట్టాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. హైదరాబాదులో జరిగే రాష్ట్ర సదస్సులో ప్రజా పతినిధులు, నాయకులు మాట్లాడి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ డిమాండ్లను తెలియజేస్తారని ఆయన తెలిపారు. ఈ రాష్ట్ర సదస్సుకు ఉపాధి కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు పి. శంకర్, నాయకులు నందిమల్ల రాజు,తిరుమల శ్రీనివాసులు, సతీష్, వెంకటేష్ లు పాల్గొన్నారు.

సురేష్ శెట్టికి ఘన సన్మానం



నవ తెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో శనివారం పూరి సురేష్ శెట్టి ఆత్మకూరు వచ్చిన సందర్భంగా ఆత్మకూరు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో షాలువతో పూరి సురేష్ శెట్టి ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు శేఖర్ మాట్లాడుతూ .. సురేష్ శెట్టి కారోన కాలంలో ఆయన ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా కరోనా పేషంట్లకు దగ్గరికి వెళ్లి మాస్కులు ,అన్నదానం, శానిటైజర్లు ,ఉచితంగా అంద చేశారని వారు చెప్పారు. కృష్ణపట్నం ఆనందయ్య మందును ,నిత్యవసర వస్తువులు, పలు సేవా కార్యక్రమాలు శ్రీ వాసవి సేవాసమితి ,వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సేవలో అందించారని తెలిపారు. నిస్వార్థ సేవలకు గుర్తింపుగా తమిళనాడులోని ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ యూనివర్సిటీ వారు డాక్టర్ రేట్ పట్టా ఇచ్చి ఆయనను ఘనంగా సత్కరించినట్లు ఆయన పేర్కొన్నారు. పూరి సురేష్ శెట్టి నిత్యం ప్రజా సేవలో ఉండటం గర్వకారణమని వారు కొనియాడారు. పూరి సురేష్ శెట్టి వనపర్తి ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారులుగా సేవలందిస్తున్నారు అని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు. ఇట్టి కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు నాగరాజు, శేఖర్, శివరాజు, నరసింహ శెట్టి, లక్ష్మీనారాయణ శెట్టి, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

లోకేషబాబుకు రామన్ గౌడ్ శుభాకాంక్షలు



నవతెలంగాణ- పెబ్బేరు

ఆంధ్ర ప్రదేశ్ రాజధాని అమరావతి ఉండవెల్లి లో టీడీపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లోనే అత్యధిగా మొదటి మెజార్టీతో గెలిచిన నారా లోకేషబాబు ని కలసి శనివారం కలసి శుభాకాంక్షలు తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఎస్.రామన్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో తెలుగుదేశం పార్టీ గెలుపు ప్రభంజనంలో లోకేష్ ది ప్రత్యేకమని అన్నారుఎందకంటే గత ఎన్నికలలొ చంద్రబాబు నాయుడు పైన ఎక్కుపెట్టిన విమర్శలకన్న లోకేషబాబు పై ,విమర్శలు,అవమానాలే అధిం...అయిన వెనకడుగు వేయకుండా తెలుగుదేశం పార్టి పుట్టినప్పటి నుండి గెలవని మంగళగిరి నియ్జెజకవర్గంలో కమ్మ సామాజికవర్గం ఓట్లు కేవలం రెండు శాతం ఉన్న నియోజకవర్గాన్ని ఎన్నుకుని గత 2019 ఎన్నికలో కష్టపడినప్పటికీ ఓడినా కొందరి లాగ ఓడిపోగానే నియోజకవర్గాన్ని మార్చకుండ లోకేషబాబు ఓడిన చోటే పోటీ చేసి రాష్ట్రంలో గెలిచారన్నారు. అభ్యర్థులు లో మొదటి మెజారిటీ తో 91వేల ఓట్లకి పైగ గెలిచి చరిత్ర సృష్టించారన్నారు.లోకేషబాబు ఈ గెలుపు భాటలొ చేసిన విమర్శలనే ఆయుదాలుగ మలచుకుని రాటు దెలిన విధానం ,యువగళంతో ప్రతి గడప గడపలలో గళమై నేటి యువతరానికి యువగళమై సాగిన విదానం చిరస్మరనీయం.భవిష్యత్తులో భావి భారత యువ నాయకులలో అగ్రగామిగా ఉండాలని కోరుకుంటున్నాని రామన్ గౌడ్ అన్నారు.

రక్త ఫలితాలు అందించండి

పట్టణ గ్రామాల ప్రజల వినతి.



నవతెలంగాణ -ఆత్మ కూరు

ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వివిధ వ్యాధులతో బాధపడుతున్న వ్యక్తుల రక్త నమూనాలు సేకరించిన ఆ తర్వాత వాటిని జిల్లాలోని వివిధ ప్రాంతాలకు తీసుకువెళ్లి ల్యాబ్లో పరిశీలించి ఫలితాలు వచ్చేవి. అయితే గత వారం రోజుల నుండి రక్తనమూణాలు తీసుకు వెళ్లే వాహనం రాకపోవడం లేదని సంబంధిత సిబ్బంది తెలిపారు.వారికి గత కొన్ని నెలలుగా వేతనాలు పెండింగ్లో ఉండడంతో వాహనాలతో నిలిపి వేసినట్లు త్వరలోనే ఈ నెల 15వ తేదీ నుంచి వచ్చే అవకాశం ఉన్నట్లు సిబ్బంది తెలిపారు.

వాహనాలు వచ్చే విధంగా చూడాలి



ఆత్మకూరు పట్టణంలోనే ప్రభుత్వ ఆసుపత్రి నందు గత వారం రోజుల నుండి రక్త నమూనాల ఫలితాలు రావడంలేదు.వివిధ వ్యాధులతో బాధపడుతున్న వారికి ఇబ్బంది కలుగుతుంది, కావున సంబంధిత అధికారులు చొరవ తీసుకొని రక్త నమూనాలను తీసుకొని వెళ్లే వాహనాలు వచ్చే విధంగా కృషి చేయాలని కోరుతున్నాను.

బిఆంజనేయులు, ఆత్మకూర్

జర్నలిజానికి నిజమైన మార్గదర్శి రామోజీరావు

వనపర్తి రూరల్లో..



నవతెలంగాణ- వనపర్తి రూరల్

జర్నలిజానికి నిజమైన మార్గదర్శి రామోజీ రావని ఎంతోమంది జర్నలిస్టులను తీర్చిదిద్దిన ఘనత ఆయనకే దక్కుతుందని బి ఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామోజీ ఫిలిం సిటీ అధినేతగా ఉన్న ఆయన మరణం తీరని లోటు అని ఈయన తనదైన ముద్ర వేసుకొని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ లో స్థానం దక్కించుకున్న మహెూన్నతుడని శనివారం తెల్లవారుజామున హైదరాబాద్ లని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించారని ఆయన మరణం తీరని లోటని ఆయన అన్నారు మధ్యతరగతి కుటుంబంలో మధ్య తరగతి కుటుంబంలో జన్మించి అంచల ంచెలుగా ఎదుగు తూ వేల మందికి ఉపాధి కల్పించారని ఆయన అన్నారు.



పెబ్బేరులో..

పెబ్బేరు : సినిమారంగంలో, మీడియా రంగంలో అనూహ్యమైన టువంటి మార్పులు తీసుకువచ్చి ఎప్పటికప్పుడు ప్రజాక్షేత్రంలో ప్రశ్నించే గొంతుకగా వెలుగెత్తిన అక్షర యోధుడు రామోజీరావు గారి మరణం మీడియా రంగానికిటీ అటు సిని రంగానికి తీరని లోటని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. 1974లో ఈనాడు పేపర్ ను స్థాపించి పత్రికా రంగంలో తనదైన ముద్రను వేశారని ఆయన అన్నారు..తెలుగు భాషను కాపాడు కునేందుకు ప్రతి అక్షరం తెలుగులోనే రాయాలని సంకల్పించి, తెలుగు వెలుగు మాస పత్రికను స్థాపించారని ఆయన గుర్తు చేశారు. ఆయన 1995లో ఈటీవీని ప్రారంభించి 2003లో ఈటీవీ 2...24 గంటల వార్త ప్రసారాలను ప్రజలకు అందించారని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా రామ్మోజి రావు మృతి పట్ల ఆయన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

వనపర్తి రూరల్ : ఈనాడు పత్రిక అధిపతి పారిశ్రామికవేత్త రామోజీరావు మరణం పట్ల బి ఆర్ ఎస్ నాయకులు శనివారం నాడు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఇంటిలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కట్టే యాదవ్ పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్ మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి కౌన్సిలర్ నాగన్న యాదవ్ నందిమల్ల రమేష్ సూర్యవంశం గిరి నాయకులు స్టార్ రహీం చిట్యాల రాము యుగంధర్ రెడ్డి వజ్రాల రమేష్ అంజన్న పాల్గొన్నారు

వనపర్తి రూరల్ : ప్రముఖ పారిశ్రామికవేత్త ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు మరణం తీరని లోటని మాజీ మంత్రి రావుల చంద్రశేఖర్ రెడ్డి పొన్నాల లక్ష్మయ్య అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన క్రమశిక్షణ సమయపాలన జ్ఞానం అమోఘమని సామాన్య జీవితంలో నుండి ప్రారంభించి అంచలంచెలుగా ఎదిగి ఈనాడు ఈటీవీ అనే సంస్థలను నిర్మించి వేలాదిమంది యువతకు ఉపాధి కల్పించారన్నారు. నేటి యువతరం ఆయనను ఆదర్శప్రాయంగా తీసుకోవాలని వారన్నారు వారి మరణ వార్త చాలా విషాదకర మన్నారు. వారి ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులకు మనోధర్యం కలిగించాలని వారు కోరారు.

చేప మందు పంపిణీ



నవ తెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో శనివారం ప్రతి సంవత్సరం మృగశిర కార్తీ సందర్భంగా దమ్ము ,ఆస్తమా నివారణకు ఇచ్చే నివారణ చేప మందు నిర్వహకులు శుక్రవారం ఆత్మకూరు పట్టణంలోని ఎంజి గార్డెన్ పక్కన ఇచ్చారు.ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా మృగశిర కార్తీ సందర్భంగా పూర్వీకుల సాంప్రదాయం ప్రకారం వంశం ఇచ్చే మందు ఇస్తున్న కోతులు కాదు ఈ మందు వలన దగ్గు, దమ్ము, ఆయాసం కు మంచి పని చేస్తుందన్నారు. ప్రభుత్వం చే గుర్తించబడిన ఆయుర్వేద మందు అని ఆయన పేర్కొన్నారు.ఈ మందు ఆత్మకూరు పట్టణంలో శని, ఆదివారాలలో కూడా వేయనున్నట్లు తెలిపారు. మందు ధర 200 ఉంటుందన్నారు. అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

పెద్దమ్మ తల్లి దీవెనలు ఉండాలి

- రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి

నవ తెలంగాణ- ఆత్మకూరు



ఆత్మకూరు పట్టణంలో శనివారం పార్లమెంట్ స్థానంలో అరుణమ్మ విజయం సాధించిన సందర్భంగా పట్టణంలోని పదవ వార్డులో పెద్దమ్మ తల్లి దేవాలయాన్ని రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి దర్శించుకుని మొక్కు చెల్లించు కున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమ్మవారి ఆలయ అభివృద్ధికి సహకరిస్తానని తెలిపారు.అదేవిధంగా గుడి ప్రాంగ ణంలో ఉన్న మోటార్ కు అనుసంధానంగా ఒక వాటర్ ట్యాంకు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.ఇట్టి కార్యక్రమంలో ఆత్మకూరు మండల అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, తమ్మలి విజయ్, తమ్మలి వెంకటేష్, అనిల్ కుమార్ గౌడ్, ఎల్బిసి రమేష్ ,చందు ,ఎల్లన్న, సూరి, వెంకటరాములు, ఆంజనేయులు, బోరెల్లి రాము, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

వ్యాధిగ్రస్తులకు ఉచితంగా మందులు

నవతెలంగాణ వనపర్తి రూరల్



జాతీయ ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా జాతీయ అసంక్రమిక వ్యాధుల నివారణ కార్యక్రమం కింద నిర్వహించామని జిల్లా ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ రామ చంద్రరావు తెలిపారు. స్క్రీనింగ్ టెస్ట్ లో భాగంగా వనపర్తి జిల్లాలో 30 సంవత్స రాలు దాటిన 134 మందికి జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల యందు సబ్ సెంటర్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ల ల లో హైపర్ టెన్షన్ డయాబెటిస్ ఓరల్ క్యాన్సర్ బ్రెస్ట్ క్యాన్సర్ సర్వైకల్ క్యాన్సర్ లకు సంబంధించి స్క్రీనింగ్ చేశారు. జబ్బు ఉన్నటువంటి వారికి నెలకు సరిపోయినటువంటి మందులను అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు జిల్లా ఆసుపత్రి నందు నిర్వహిస్తున్నటువంటి ఎన్సీడీ క్లినిక్ యందు ఉచితంగా ఇచ్చామన్నారు. ఇప్పుడు నిర్వహిస్తున్నటువంటి మూడో విడత కార్యక్రమం నందు ఆశా కార్యకర్తలు ఇంటింటికి సర్వే నిర్వహించి 30 సంవత్సరాలు దాటిన వారి ఆధార్ కార్డులు ఆరోగ్య సమాచారాన్ని సేకరిస్తారని తెలిపారు. కావున ప్రజలందరూ ఆశా కార్యకర్తలకు సహకరించి వారు అడిగినటువంటి ఆరోగ్య సమాచారా నీకి సంబంధించిన వివరాలను తెలపాలన్నారు. మీ యొక్క ఆధార్ కార్డులు వారికి చూపించాలని తెలిపారు. మీకు అందుబాటులో ఉన్నటువంటి ఆరోగ్య కేంద్రాలకు వెళ్లి అక్కడ ఉన్నటువంటి ఏఎన్ఎం ఎంఎల్ హెచ్పి ద్వారా హైపర్ టెన్షన్ డయాబెటిస్ ఓరల్ క్యాన్సర్ స్క్రీనింగ్ చేయించుకొని ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డు జనరేట్ చేయించుకొని ఎన్సిడి పోర్టల్ లో లింకు చేయించుకొవాలని తెలిపారు. నిర్ధారణ అయిన హైపర్ టెన్షన్ డయాబెటిక్ కేసులకు సంబంధించి సంబంధిత ఆరోగ్య కేంద్రాల యందు ఉచితంగా నెలకు సరిపడా మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. అనుమానిత బ్రెస్ట్ క్యాన్సర్ సర్వేకల్ క్యాన్సర్ ఉన్నవారికి జిల్లా మాతా శిశు సంరక్షణ కేంద్రంలో నిర్వహిస్తున్నటువంటి డేకేర్ క్యాన్సర్ సెంటర్ కు రిఫర్ చేయడం జరుగుతుందన్నారు. అక్కడ పరీక్షించి నిర్ధారించి నిర్ధారణ ఆయిన కేసులను హైదరాబాద్ నందు ఎంఎన్జే క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ నందు ఉచితంగా చికిత్స అందించామని ఆయన తెలిపారు. కార్యక్రమం నందు ప్రతి ఒక్కరూ స్క్రీనింగ్ చేసుకునే విధంగా సహకరించాలని ఆయన కోరారు.

3
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
ఆదివారం | జూన్ 09, 2024 | www.navatelangana.com



రామోజీరావుకు ఘన నివాళి

నవతెలంగాణ-కందనూలు

జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో శనివారం రామోజీరావు చిత్ర పటానికి శనివారం పూలమాలవేసి జర్నలిస్టులు ఘనంగా నివాళులు అర్పించారు. పత్రికారంగానికి దిక్సూచిగా, జర్నలిజానికి మార్గదర్శిగా నిలిచిన ఈనాడు దినపత్రికల అధినేత రామోజీరావు ఆశయ సాధన కోసం ముందుకు వెళ్దామని సీనియర్ జర్నలిస్టులు అబ్దుల్లా ఖాన్, జెమిని సురేష్, ఈనాడు సురేష్, చంద్రశేఖర రావు, రాజేష్ గౌడ్‌లు అన్నారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ఉమా శంకర్, అహ్మదుల్లా ఖాన్, వెలుగు సత్యం, 6 టీవీ శ్రీనివాస్ గౌడ్, షేక్ ఫరీద్ అహ్మద్, పాలాది యాదయ్య, మహాన్యూస్ సత్యం, బాలస్వామి, సాజిద్, ఈటీవీ జాకీర్, ఎన్టీవీ వెంకటేష్, బాదం పరమేష్, ఈనాడు మల్లేష్, విజయ క్రాంతి, మల్లేష్, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, ఫోటో వీడియో, జర్నలిస్టులు, ఫ్రీ లాన్స్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలి

- బీసీ పొలిటికల్ జేఏసీ జిల్లా కన్వీనర్ దన్నోజు అరవింద్ చారి



నవతెలంగాణ-కందనూలు

కేంద్రంలో కొత్తగా కొలువు దీరిన ఎన్డీఏ ప్రభుత్వం దేశవ్యాప్తం గా కుల గణన చేపట్టి అందులో బీసీ కుల జనాభాను లెక్కించాలని బీసీ పొలిటికల్ జేఏసీ జిల్లా కన్వీనర్ దన్నోజు అరవింద్ చారి డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో బీసీ సంఘాలు శనివారం ఏర్పాటు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో కొత్తగా కొలువు దీరిన ఎన్డీఏ ప్రభుత్వం దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టి అందులో బీసీ కుల జనాభాను కూడా లెక్కించాలన్నారు. బీసీ కుల గణన చేపట్టిన జేడీయూ(నీతిశ్), రామ్ విలాస్ పాస్వన్ పార్టీలను ఆయన అభినందించారు. ఎన్డీఏ భాగస్వామ్యమైన తెలుగుదేశం పార్టీ కూడా ఈ ఏజెండాకు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ కాళ్ళ నిరంజన్, బీసీ సంఘం నాయకులు రాజు, రాకేష్, కృష్ణ, తిరుపతయ్య, మల్లేష్, శ్రీనివాసు లు, లక్ష్మయ్య, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

ఎలక్షన్ ఏదైనా కాంగ్రెస్‌దే విజయం

- జేఎస్ఆర్ చైర్మన్



నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

భువనగిరి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్ లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న (అలియాస్ చింతపండు నవీన్) ఘన విజయం సాధించిన సందర్భంగా కాంగ్రె స్ నాయకులు జేఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు జమ్ముల సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బాణసంచా కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సంద ర్భంగా జమ్ముల సతీష్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ప్రజల వెంట ఉంటూ ప్రజల గోస తెలిసిన నాయకుడిగా, ఉద్యమాలలో అలుపెరుగని పోరా టాలు చేసి నేడు ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్న గెలుపొందడం హర్షిం చదగ్గ విష యమన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ గెలవడం ఖాయమన్నారు. నేడు బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించ డానికి అసత్య ప్రచారాలు చేస్తున్నారని, తప్పుడు ప్రచారాలను తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు హబీబ్, జబ్బార్, తైలి శ్రీనివాసులు, కౌన్సిలర్ నిజాం పాల్గొన్నారు.

వరంగల్‌లో మాదిగల కవాతు జయప్రదం చేయండి

- ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు గూట విజయ్ మాదిగ



నవతెలంగాణ-కందనూలు

వరంగల్‌లో మాదిగల కవాతు జయప్రదం చేయాలని ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు గూట విజయ్ మాదిగ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని బాబు జాగ్జీవన్ రామ్ భవనంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. జులై 7న ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వరంగల్‌లో మాదిగల కవాతు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కవాతు విజయవంతం కోసం మండల, గ్రామస్థాయిలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల కమిటీలు పూర్తి చేయాలని సూచించారు. ప్రతి గ్రామం నుంచి జులై 7న వరంగల్ భారీగా తరలిరావాలని కోరారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ద్వారా అన్ని కులాలకు విద్యా, ఉద్యోగ, సంక్షేమ, రాజకీయ రంగాలలో తగిన అవకాశాలు లభించి సామాజిక న్యాయం అమలవుతుందన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి యాదగిరి, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ సౌట కాశీం, జిల్లా నాయకులు సులిగిరి శ్రీనివాస్, కొయ్యల వెంకటేష్, బర్పటి రాజు, నాగన్న, యాకూబ్, శివ పాల్గొన్నారు.

అన్నదాతలు ఆనందంగా ఉండాలి

- కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నిఖిల్ రెడ్డి



నవతెలంగాణ - ఊరుకొండ

మృగశిర కార్తెకు స్వాగతం పలుకుతూ.. తొలకరి పలకరింపుతో.. పుడమి పులకరించి వర్షాలు సకాలంలో కురిసి రైతులు వేసుకున్న ప్రతి పంట మంచిగా పండి అధిక దిగుబడులు పొంది అన్నదాతలు ఆనందంగా ఉండాలని కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మాదారం మాజీ సర్పంచ్ ధ్యాప నిఖిల్ రెడ్డి కోరారు. శనివారం మృగశిర కార్తిని పురస్కరించుకుని ధ్యాప నిఖిల్ రెడ్డి నవతెలంగాణతో మాట్లాడు తూ తీవ్రమైన ఎండల నుండి రైతన్నల పంటల సాగుకు సకా లంలో పడుతున్న వర్షాల వలన వాతావరణం చల్లబడడంతో పుడమి తల్లితో పాటు.. మానవ శరీరంలో కూడా ప్రకృతి మార్పు ప్రభావం ఉంటుందనీ, ఈ మార్పు తట్టుకోవడానికి మృగశిర కార్తి రోజు ప్రతి ఒక్కరూ చేపలను తినాలని, చేపలను తినలేని వారు తప్పనిసరిగా ఇంగువ, బెల్లం కలిపి ముద్దలుగా చేసి కుటుంబంలో చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరూ తినాలనీ సూచించారు. ఈ విధంగా తినడం వలన శరీరం బలంగా ఉంటూ రోగ నిరోధక శక్తి పెరుగు తుందనీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న కాంగ్రెస్ పార్టీ తరఫున ఘన విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

నేడే గ్రూప్-1 పరీక్ష

- పరీక్షకు ఏర్పాట్లు సిద్ధం చేసిన నిర్వాహకులు
- తెలకపల్లి మండలంలో 2 సెంటర్లు



నవతెలంగాణ - తెలకపల్లి

మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించే గ్రూప్-1 ప్రిలిమీనరీ పరీక్షకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు సెంటర్ల నిర్వాహకులు శనివారం తెలిపారు. మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల సెంటర్‌లో 288 మంది, గోవర్ధన్ రెడ్డి డిగ్రీ కళాశాలలో 312 మంది మొత్తం 2 సెంటర్లలలో 600 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నట్లు వారు తెలిపారు. ఈ రెండు సెంటర్లలోని ఇన్విజిలేటర్లకు సమావేశం నిర్వహించి తగు సూచనలు చేసినట్లు వారు తెలిపారు. పరీక్ష నిర్వహణ ఏర్పాట్లలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు ఏర్పాటు చేసినట్లు పరీక్షా సెంటర్ల నిర్వాహకులు తెలిపారు. పరీక్ష రాసే అభ్యర్థులు ఉదయం 9గంటలకు పరీక్ష సెంటర్‌కు చేరుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా సెంటర్ల చీఫ్ సూపరిండెంట్‌లు, నిర్వాహకులు తిరుపతయ్య, వి.రాజ మహేందర్ రెడ్డి, ఎం.ప్రకాష్ రెడ్డి, ఎస్.సందీప్ కుమార్, ఇన్విజిలేటర్లు పాల్గొన్నారు.

ఖరీఫ్ సీజన్‌లో సహకరిస్తున్న వర్షాలు..

- ఆనందం వ్యక్తం చేస్తున్న రైతులు..
- నీళ్లతో కలకలాడుతున్న చెరువు

నవతెలంగాణ-అచ్చంపేట

ప్రస్తుతం వ్యవసాయ రంగానికి ఖరీఫ్ సీజన్ ప్రారంభమయ్యింది. కురుస్తున్న వర్షాలకు పల్లెల్లోని చెరువులు, కుంటలు నీళ్లతో కళకళలాడుతున్నాయి. సకాలంలో వర్షాలు కురుస్తుండడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వారి వారి వ్యవసాయ పొలాలలో దుక్కులు దున్నుతూ వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. బుధవారం రాత్రి కురిసిన వర్షానికి చెరువుల్లోకి నీరు వచ్చి చేరింది. మండల పరిధిలోని బోల్గేట్‌పల్లి దగ్గర చంద్రసాగర్ పరుగులు పెడుతుంది. చౌటపల్లి, నడింపల్లి చెరువులలోకి వర్షంనీరు వచ్చింది. వివిధ గ్రామాల్లోని చెరువులు నీటితో కలకలాడుతున్నాయి. బల్మూరు మండలం నుండి అటవీ ప్రాంతంలో ఉన్న ఋషులు చెరువు నీటితో నిండుగా ఉంది. నాగర్‌కర్నూలు జిల్లా వ్యవసాయ అధికారులు 2024-25 ఖరీఫ్ సీజన్ సాగు ప్రణాళిక సిద్ధం చేశారు. గత ఏడాది ఖరీఫ్ సీజన్‌లో పంటలు సక్రమంగా పండక రైతులు తీవ్రంగా నష్టపోయారు. ప్రసాద్ గత నాలుగు ఐదు రోజులుగా రోజు సాయంత్రం వర్షాలు కురుస్తున్నతో రైతులు పంట పొలాలను సావుకు సిద్ధం చేసుకుంటున్నారు.





జిల్లా వ్యాప్తంగా 20 మండలాల పరిధిలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో 4,73,760 ఎకరాల భూమిసాగు అవుతుందని వ్యవసాయ అధికారులు అంచనా వేశారు. 1,40,082 ఎకరాలలో వరి, 3,785 ఎకరాలలో కంది పంట, 45,247 మొక్కజొన్న, 3,442 ఎకరాలలో జొన్న పంట, 748 ఎకరాలలో మినుములు పంట 294 ఆముదం పంట, 847 ఎకరాల్లో వేరుశెనగ పంటలు, 4వేల ఎకరాలలో ఇతర పంటలు సాగు చేయనున్నారు. ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు వ్యవసాయ అధికారులు వెల్లడిస్తున్నారు.

లోక్ అదాలత్‌లో 17,387 కేసుల పరిష్కారం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్ బాబు



నవతెలంగాణ-కందనూలు

కక్షిదారులకు సత్వర న్యాయం అందించడానికి లోక్ అదాలత్ సరైన వేదిక అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్ బాబు అన్నారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలతో శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా కోర్టు కాంప్లెక్స్‌లో నిర్వహిం చిన లోక్ అదాలత్ కార్యక్రమాన్ని జిల్లా జడ్జి ప్రారంభించి పలు కేసులను కక్షిదారుల సమక్షంలో అప్పటికప్పుడే రాజీమార్గం ద్వారా పరిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రథమ శ్రేణి న్యాయమూర్తి డి.రాజేష్ బాబు మాట్లాడుతూ రాజీ మార్గమే రాజ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులు కేసులను రాజీ కుదుర్చుకుని విలువైన డబ్బు, సమయం ఆదా చేసుకోవాలన్నారు. క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయాలే వ్యక్తి కష్ట, సుఖాలను నిర్ణయిస్తాయన్నారు. రాజీ మార్గం ద్వారా కేసులు పరిష్కరించుకుంటే బహుళ ప్రయోజనాలు ఉన్నాయన్నారు. లోక్ అదాలత్లో పరిష్కరించే కేసులకు అప్పీలు ఉండదని పేర్కొన్నారు. లోక్ అదాలత్ కేసులు పరిష్కరించుకుంటే సమయం, డబ్బు ఆదా అవుతుందన్నారు. నాగర్‌కర్నూలు జిల్లా కోర్టుతోపాటు కల్వకుర్తి, కొల్లాపూర్, అచ్చంపేట పట్టణాల్లోని కోర్టుల్లో నిర్వ హించిన లోక్ అదాలత్ ద్వారా 17,387 కేసులు, వివిధ బ్యాంకు కేసుల్లో రాజీ కుదరగా, దాదాపు రూ.35లక్షల 3వేల 183 సెటిల్‌మెంట్ అయినట్లు జడ్జి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి సబిత, జూనియర్ సివిల్ జడ్జి మౌనిక, మరో జూనియర్ సివిల్ జడ్జి కే.మమత రెడ్డి, బార్ అసోసియేషన్ కార్యదర్శి పర్వత్ రెడ్డి, ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

కల్వకుర్తి : రాజీ మార్గమే రాజ మార్గమని, కేసుల పరిష్కారానికి కృషి చేయాలని సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి అన్నారు. కల్వకుర్తి కోర్టు ఆవరణలో శనివారం మెగా లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ ప్రతి ఒక్కరు రాజీమార్గంతో ముందుకు సాగితే వారికి ఎంతో మేలు జరుగు తుందన్నారు. జూనియర్ సివిల్ జడ్జి జడ కావ్యతో కలిసి ఆమె కేసులను పరిష్క రించారు. మొత్తం 1,207 కేసులను పరిష్కరించినట్లు తెలిపారు. 19 పోలీస్ కేసులలో ఇరు వర్గాల మధ్య రాజీ కుదిరించగా, 86 పోలీస్ కేసులలో నిందితులు నేరాన్ని అంగీకరించడంతో వారికి రూ.2.69లక్షల జరిమానా విధించారు. 1,121 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో నిందితులకు కోర్టు జరిమానా విధించింది. అనంతరం ఆమె మాట్లాడుతూ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కోర్టు పరిధిలో ఉన్న కేసుల పరిష్కారానికి పోలీసులతో పాటు న్యాయవాదులు కృషి చేశారని ఈ సందర్భంగా వారిని అభినందించారు.



- కోర్ట్ ఆవరణలో మొక్కలు నాటిన జడ్జి..

కల్వకుర్తి కోర్టు ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి జూనియర్ సివిల్ జడ్జి జడ కావ్యతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను సంరక్షించే విధంగా కృషి చేయాలని ఆమె కోరారు. మొక్కల పెంపకం వల్ల పర్యావరణ పరిరక్షణతో జీవకోటికి మేలు జరు గుతుందన్నారు. కార్య క్రమంలో సిఐ నాగార్జున, ఎస్సై మాధవ రెడ్డి, ఊరుకొండ ఎస్సై వీరబాబు, బార్ అసోసియేషన్ నాయకులు, న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లివ్వాలి

- సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఏపీ.మల్లయ్య



నవతెలంగాణ-కల్వకుర్తి

కల్వకుర్తి మున్సిపాలిటీలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే లబ్ధిదారులకు కేటాయించాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఏపీ.మల్లయ్య డిమాండ్ చేశారు. పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీఐటీయూ జిల్లా అధ్యక్షులు అంజనేయులుతో కలిసి ఆయన మాట్లాడారు. ఏడాది క్రితం జిల్లా కలెక్టర్ సమక్షంలో లక్కీ డిప్ ద్వారా డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులను ఎంపిక చేసి ఇప్పటికి వారికి ఇండ్లు అప్పగించలేదన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధన కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించామని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారులకు కేటాయించాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిరుపయోగంగా ఉండడం వల్ల శిథిలావస్థకు చేరి కూలిపోయే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో దాదాపు రూ.30 నుంచి 40 లక్షల మైనర్ రిపేర్ ఉందని, వెంటనే మరమ్మత్తులు చేయించి లబ్ధిదారులకు అప్పగించాలని కోరారు. కార్యక్రమంలో బీసీ సబ్ ప్లాన్ సాధనా కమిటీ నాయకులు రమేష్ చారి, మహిళా సంఘం నాయకురాలు పద్మ, భాగ్యమ్మ, జయమ్మ, శ్రీనివాసులు, వెంకటాచారి పాల్గొన్నారు.

చదువు మనిషి జీవితాన్ని మారుస్తుంది

- ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

ప్రస్తుత సమాజంలో చదువు అనేది ప్రముఖ పాత్ర వహిస్తుందని చదువు అనేది మనిషి జీవితాన్ని మారుస్తుందని చంద్రకల్ జెడ్‌పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని చంద్రకళ గ్రామంలో జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని బడిఈడు జిల్లా తల్లిదండ్రులకు అవగాహన కల్పించి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఆయన తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యా యులు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు, నిరంజన్, సీఆర్‌పీ రామేశ్వర్ రెడ్డి గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

నిజాలను నిర్భయంగా రాసే పత్రిక నవ తెలంగాణ

- ఊరుకొండ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అమీర్



నవతెలంగాణ - ఊరుకొండ

ఊరుకొండ మండలంలో అవినీతి అక్రమాలను వెలికి తీసి తనదైన శైలిలో నిజాలను నిర్భయంగా రాస్తున్న పత్రిక నవతెలంగాణ అని.. ఊరుకొండ మండల నవ తెలంగాణ రిపోర్టర్, మాజీ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు గువ్వ వరప్రసాద్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని.. పరంగా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఉరుకొండ బెస్ట్ క్లబ్ మండల అధ్యక్షులు అమీర్, బుడమ జంగయ్యలు అన్నారు. శనివారం ఊరుకొండ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో నా తెలంగాణ మండల రిపోర్టర్ గువ్వ వరప్రసాద్ జన్మదిన వేడుకల్లో భాగంగా శాలువాతో సన్మానించి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి, మాజీ సర్పంచ్ మేకల శ్రీనివాసులు, నాయకులు సందీప్ (మున్న), ఆంజనేయులు, కిట్టు, లక్ష్మణ్, మల్లేష్, రిపోర్టర్ రాజు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-1 పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు : ఎస్పీ



నవతెలంగాణ-కందనూలు

జిల్లాలో మొత్తం 18 గ్రూప్-1 పరీక్ష కేంద్రాలు, పరీక్ష రాయనున్న 5,221 విద్యార్థులు జిల్లాలో మొత్తం 18 పరీక్ష కేంద్రాల దగ్గర 95 మంది పోలీస్ సిబ్బంది తోటి పటిష్ట బందోబస్తు జిల్లాలో నేడు జరగనున్న గ్రూప్-1 పరీక్ష సందర్భంగా జిల్లాలో ఉన్న 18 పరీక్ష కేంద్రాల (నాగర్‌కర్నూల్-14, పాలెం-2, తెల్కపల్లి-2) దగ్గర 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తెలిపారు. పరీక్ష కేంద్రాల దగ్గర జిరాక్స్ సెంటర్లు, ఇంటర్నెట్ సెంటర్స్ గానీ ఇతర వేరే షాపులను కూడా మూయించడం జరుగు తుందని, ప్రతి పరీక్ష కేంద్రం దగ్గర 5 మంది పోలీస్ సిబ్బంది తోటి కటుదిట్టమైన భద్రత ఏర్పాటు చేస్తు న్నామని బయోమెట్రిక్ ఉంటుంది. కావున పరీక్ష రాసే విద్యార్థులు గంట ముందు పరీక్ష కేంద్రాల దగ్గరికి వచ్చి వాళ్ల వాళ్ల పరీక్ష కేంద్రాలలో వెళ్లాల్సిందిగా తెలిపారు. నిమిషం ఆలస్యం అయిన లోనికి పంపడానికి వీలు లేదని హాల్ టికెట్, ఐడి కార్డ్ అన్ని జాగ్రత్తగా చూసుకొని పరీక్ష కేంద్రాలకు రావాల్సింది గా తెలిపారు. మీ పరీక్ష కేంద్రాల ఏరియా మీకు తెలియకుంటే నాగర్‌కర్నూల్ బస్టాండ్ దగ్గర యూనిఫాంలో 3 టీంలుగా 6 మంది పోలీస్ సిబ్బంది ఉంటారని వారిని పరీక్ష కేంద్రాల అడ్రస్ అడిగి తెలుసుకుని మీ పరీక్ష కేంద్రాలకు వెళ్లాల్సిందిగా ఎస్పీ తెలిపారు. ఏమైనా అనివార్య కారణాల వల్ల ఆలస్యం అయినచో బస్టాండ్ దగ్గర నుంచి అక్కడ ఉన్న పోలీస్ సిబ్బంది పోలీసు వాహనాలలో విద్యార్థులను పరీక్ష కేంద్రాల దగ్గరికి చెరుస్తారని ఎస్పీ తెలిపారు.

ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి

- బీఆర్ఎస్వి జిల్లా నాయకుడు డి.శేఖర్

నవతెలంగాణ-కొల్లాపూర్

విద్య హక్కు చట్టం ప్రకారం ప్రవేట్ పాఠశాలలో 25శాతం ఉచితంగా పేద విద్యార్థులకు విద్యను అందించాలి బీఆర్ఎస్వీ జిల్లా నాయకుడు డి.శేఖర్ శనివారం ఎంఈఓ ఆఫీస్ విష్ణుకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొల్లాపూర్‌లో విచ్చలవిడిగా యూనిఫామ్, పాఠ్య పుస్తకాలు అమ్ముతున్న ప్రవేట్ పాఠశాలలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. గుర్తింపు లేని ప్రైవేట్ పాఠశాలలను తక్షణమే రద్దు చేయాలన్నారు. ఈ సందర్భంగా బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి బి.దాస్ మాట్లాడుతూ విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేట్ పాఠశాలలో 25శాతం పేద, మధ్య తరగతి విద్యార్థులకు సీట్లు కేటాయించాలని విద్యా అనేది సేవా కిందికి వస్తుందని, కానీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల విద్య అనేది వ్యాపారంగా మారిందని ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలను పట్టించుకోకుండా విచ్చలవిడిగా ప్రైవేటు పాఠశాలలకు అనుమతులు ఇస్తున్నారని అందుకు నిదర్శనమే జిల్లాకు ఒక డీఈవో ఉండాల్సింది పోయి రెండు జిల్లాలకు ఒక డీఈవోను ఇన్‌ఛార్జీలుగా కేటాయిస్తూ విద్యావ్యవస్థ పర్యవేక్షణ లోపం జరుగుతుందన్నారు. అలాగే మండలానికి ఒక ఎంఈఓ ఉండాల్సింది ఆరు మండలాలకు ఒక ఎంఈఓను ఇన్‌ఛార్జిగా నియమిస్తూ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు.



తక్షణమే డీఈవో ఎంఈఓ పోస్టులను భర్తీ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు గణేష్, శివ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శిగా పల్లెబండ నర్సిములు

నవతెలంగాణ-నారాయణపేట

నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం మొగల్ మద్క గ్రామానికి చెందిన పల్లెబండ నర్సిములు తెలంగాణ రాష్ట్ర బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హైదరాబాదులోని లంగర్ హౌస్ డివిజన్ విజయ మహేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శిగా పల్లెబండ నర్సిములును బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు పాండు యాదవ్ నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పల్లెబండ నర్సిములు మాట్లాడుతూ బీసీ కులాల హక్కుల సాధన కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. రాష్ట్రంలో బీసీలంతా ఐక్యమైతే బీసీలదే రాజ్యాధికారమన్నారు. తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు అశ్విని, ఆంజనేయులు, విజయకుమార్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు నాగరాజు, దేవేందర్, అరుణ్‌కుమార్, మొగులయ్య, రాజు, మహేష్ పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకం పటిష్టంగా అమలుపరచాలి

- వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు



నవతెలంగాణ-ఊట్కూర్

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పటిష్టంగా అమలుపరచాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు శంకర్, అశోక్, కథలప్ప అన్నారు. శనివారం మండల పరిధిలోని పెద్దజట్రం, నిల్‌గుర్తి గ్రామాలలో ఈనెల 10వ తేదీన హైదరాబాదలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగే సదస్సును జయప్రదం చేయాలని కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నర్సింలు, పద్మ, ఆశమ్మ, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

బీడీ కార్మికులకు వేతనాలు పెంచాలి : వేణుగోపాల్

నవతెలంగాణ-ఊట్కూర్

నూతన అగ్రిమెంట్‌ను అనుసరించి బీడీ కార్మికులకు పెంచిన వేతనాలు చెల్లించాలని తెలంగాణ బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు బి.వేణుగోపాల్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన ఊట్కూరులో బీడీ కార్మికులతో మాట్లాడి వారి సమస్యలను తదితర అంశాలపై తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో బీడీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై గత 2 నెలలుగా బీడీ కార్మిక జేఏసీ, బీడీ యజమానులు దఫ, దఫాలుగా జరిగిన చర్చల అనంతరం మే 5వ తేదీన పీఎఫ్ కార్డులు వున్న కార్మికులకు వేయి బీడిలకు రూ.235 పీఎఫ్ కార్డులు లేని కార్మికులకు రూ.230 ఇవ్వడానికి ఒప్పందం జరిగిందన్నారు. ఈ ఏప్రిల్ నుండి అమలు చేయాలని నిర్ణయించడం జరిగిందన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. మండలంలోని కార్మికులకు యజమానులకు కేవలం రూ.170 మాత్రమే ఇస్తూ శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. మండలంలోని కార్మికులకు ఒప్పందం ప్రకారం వేతనాలు అమలు చెయ్యాలని, లేని పక్షంలో ఆందోళన చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు, జి.వెంకట్, రాం రెడ్డి, సీఐటీయూ మండల కన్వీనర్ నారాయణ పాల్గొన్నారు.

టోల్‌ప్లాజా ఎంప్లాయిస్‌కు వేతనాలు పెంచాలి

- లేనిచో సమ్మెకు పై హెచ్చరిక



నవతెలంగాణ-ఉండవెల్లి

జోగులాంబ గద్వాలలోని 44వ జాతీయ రహదారిపై ఉన్న పుల్లూరు సమీపంలో టోల్‌ప్లాజా ఎంప్లాయిస్ యూనియన్ ఉద్యోగస్తులకు వేతనాలు పెంచాలని టోల్‌ప్లాజా ప్రాజెక్టు మేనేజర్ బాల గణేష్‌కు వినతపత్రాన్ని అందజేశారు. శనివారం టోల్‌ప్లాజా ఉద్యోగస్తులందరూ తమ సమస్యలపై పరిష్కారం కోరుతూ 12 సంవత్సరాలు పైగా విధులు నిర్వహిస్తున్న వేతనాలు పెంచడంలో నిర్లక్ష్య ధోరణి విలంబిస్తున్నారని వారు విమర్శించారు. సుమారు 77మంది సిబ్బంది వివిధ శాఖలలో పనిచేస్తున్నట్లు చాలీసాలుగా జీతాలతో కుటుంబాలు గడుపుకోవడం కష్టంగా మారిందని వారు ఆవేదన వ్యక్తపరిచారు. పలుమార్లు తమ సమస్యలపై అధికారులకు తెలియజేసిన పట్టించుకోవడంలేదని వారు విమర్శించారు. ఈనెల 15 లోపు వేతనాలు పెంచాలని, లేనిపక్షంలో ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో పీటర్, మద్దయ్య, వెంకట రాముడు, లాజర్, తదితరులు పాల్గొన్నారు.

రామోజీరావుకు శ్రద్ధాంజలి



నవ తెలంగాణ-ఇటిక్యాల

మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో ప్రధాన కూడలిలో రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అలుపెరగని పోరాట యోధుడు, ఆదర్శ మూర్తి, దార్శనికుడు, స్ఫూర్తి ప్రదాత, ఈనాడు గ్రూపు సంస్థలలో ఎందరికో ఉపాధి కల్పించిన ఆదర్శ మూర్తి ఈనాడు పాఠకుల గుండెల్లో తనదైన ముద్ర వేసుకున్న మహనీయుడు చెరుకూరి రామోజీరావుకి శ్రద్ధాంజలి ఆయనతో పాటు ఉప సర్పంచ్ పద్మా వెంకటన్న, అంజి, బీచుపల్లి, రవి, జయరాం, తిమ్మప్ప పాల్గొన్నారు.

గట్టు : మండల పరిధిలోని చాగదోన గ్రామంలో ఎంపీపీ నందు ఈనాడు గ్రూప్ సంస్థ చైర్మన్ రామోజీరావు మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎంపీపీ విజయ్‌కుమార్ మాట్లాడుతూ చెరుకూరి రామోజీ రావు (16 నవంబర్ 1936 – 8 జూన్ 2024) ఒక భారతీయ వ్యాపారవేత్త, మీడియా వ్యవస్థాపకుడు, చలనచిత్ర నిర్మాత, అతను రామోజీ గ్రూప్‌కు అధిపతిగా ఉన్నాడు. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద చలనచిత్ర నిర్మాణ సంస్థ రామోజీ ఫిల్మ్ సిటీ, ఈనాడు వార్తాపత్రిక, ఈటీవీ నెట్‌వర్క్ ఆఫ్ టీవీ ఛానెల్‌లు, ప్రియా పచ్చళ్ళు, కళాంజలి, మార్గదర్శి చిట్ఫండ్స్, చలనచిత్ర నిర్మాణ సంస్థ ఉషా కిరణ్ మూవీస్ అతని ఇతర వ్యాపారాలలో మార్గదర్శి చిట్ ఫండ్, డాల్ఫిన్ గ్రూప్ ఆఫ్ హోటల్స్, కళాంజలి షాపింగ్ మాల్, మయూరి ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్స్ ఉన్నాయి.



గ్రామానికి శుభ్రంగా ఉంచుకోవాలి

- పంచాయతి కార్యదర్శి లోకేష్

నవతెలంగాణ-ఊట్కూర్

గ్రామానికి శుభ్రంగా ఉంచుకోవడమే తమ అందరి బాధ్యతని గ్రామ పంచాయత్ కార్యదర్శి లోకేష్ అన్నారు. వర్షాలు కురవడంతో మండల పరిధిలోని చిన్నపొర్ల గ్రామంలో ఉన్న మురికి కాలువలను గ్రామ పంచాయతీ కార్మికులచే శనివారం శుభ్రం చేయించారు. మురికి కాలువలలో చెత్త చదరం ను శుభ్రం చేయించారు. వర్షం నీరు మురికి కాలువ నీరుగా నేరుగా వెళ్లే విధంగా శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబం తమ చుట్టుపక్కల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని గ్రామ స్తులకు ఆయన సూచించారు. వర్షాకాలం ఉండడంతో ప్రభుత్వ వైద్యుల సూచనలు సలహాలు పాటించాలన్నారు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



దేవాలయం లాంటి పాఠశాలలో బీరు సీసాలు



నవతెలంగాణ-గట్టు

దేవాలయం పాఠశాలలో చదువుకునే విద్యార్థులే ఈరోజుల్లో పాఠశాలను ఒక దాబాలగా తయారవుతున్నాయి రోజురోజుకు పాఠశాల దాబాలాగా మారింది. గట్టు మండల పరిధిలోని మాచర్ల గ్రామంలో ప్రాథమిక పాఠశాల జిల్లా పరిషత్ పాఠశాల అంగన్వాడీ ఉర్దూ మీడియం గ్రామపంచాయతీ కార్యాలయం కలిపి ఒకే చోటున ఉన్నాయి గ్రామంలోని పాఠశాలలో కిటికీలు, డోర్లు, గేట్లు విరగొడుతున్నా పట్టించుకునే నాధుడు కరువయ్యారు. అంతేకాదు పాఠశాల గ్రౌండ్ చాలా విశాలంగా ఉంది. పాఠశాల గ్రౌండ్‌లో, గదులలో, వరండాలలో కూల్‌డ్రింక్స్, బీరుసీసాలో మొదలైన వాటివి గుర్తుతెలియని వ్యక్తులు ఇక్కడే కూర్చొని చికెను మందు తాగుతున్నారు. కానీ ఎవరు కూడా పట్టించుకోవడం లేదు. వేసవికాలం కావడంతో ఇచ్చారు ఇంకా ఆకతాయి కుర్రాళ్ళు ప్రతిరోజు సాయంత్రం 7గంటల నుంచి రాత్రి 12గంటల వరకు అక్కడే ఆడుతూ పాడుతూ తినడం, తాగడం అంత అయిపోయిన తర్వాత సీసలు, గ్లాసులు, ప్లాస్టిక్ కవర్లు, వాటర్ బాటిల్ ఇక్కడే పడేసి పోతున్నారు. కానీ ఎవరు పట్టించుకోవడం లేదు. ప్రకటించిన విషయం కానీ ప్రాథమిక పాఠశాల మైదానంలోని ఆకతాయి కుర్రాళ్ల ప్రతిరోజు రాత్రి, పగలను తేడాకుండా పాఠశాల దగ్గర మందు, బీర్లు, చికెన్, మటన్ తిని ఇష్టానుసారంగా పాఠశాల ఆవరణంలోని వదిలేసి వెళుతున్నారు. బీరు సీసాలు గానీ కోటర్ సీసాలు గానీ వాటిని పగలగొట్టి పడేసి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. పాఠశాలలో పాఠశాలకు సెలవు వచ్చిందంటే చాలు ఇలానే కాకతీయ కుర్రాళ్ళు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ఇలా చేయడం వల్ల పాఠశాల ఒక దాబా లాగా మారిపోతుంది. ఈ పాఠశాలలోని దాదాపుగా ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు పాఠశాల ఉంది. ఈ పాఠశాలలోని సుమారుగా వెయ్యి మంది విద్యార్థులు ఉన్నారు.

ఈ పాఠశాలకు బలిగేరా, మల్లంపల్లి, ఎల్లం దొడ్డి వివిధ గ్రామాల నుంచి పాఠశాలకు వస్తూ ఉంటారు. కానీ పాఠశాల ఆవరణంలోని సెలవచ్చిన వృదల్లా పాఠశాల ఒక దాబలాగా మారిపోతుంది. ఎవరు కూడా పట్టించుకునే నాథుడు లేరు. కనుక పాఠశాల ఆవరణంలోకి రాత్రిపూట పోలీస్ సిబ్బంది పెట్రోలింగ్ కొచ్చినప్పుడు ఒకసారి పాఠశాల ఆవరణంలో వెళ్లి రావాలని గ్రామస్తులు అంటున్నారు. అలా అయితేనే పాఠశాల శుభ్రంగా ఉంటుందని గ్రామస్తులు అంటున్నారు.



గోవులను అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు : ఎస్పీ



నవతెలంగాణ-నారాయణపేట

జిల్లా పరిధిలో ఎవరైనా గోవులను అక్రమంగా రవాణా చేసిన, వధించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ యోగేష్ గౌతమ్ హెచ్చరించారు. శనివారం జిల్లా కేంద్రంలో ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పోలీస్ అధికారులతో, పశు వైద్య అధికారులతో, విశ్వహిందూ పరిషత్ నాయకులు, పశువుల వధశాల కటికె వారితో ఎస్పీ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బక్రీద్ పండుగ సందర్భంగా గోవుల అక్రమ రవాణాను అడ్డుకొనుటకు తీసుకోవాల్సిన చర్యలు గురించి, అందులో ఉపయోగించే చట్టాలు, చెక్‌పోస్ట్‌ల వద్ద తనిఖీలు నిర్వహించే సమయంలో తీసుకోవాల్సిన చర్యల గురించి తదితర విషయాలపై పీపీటీ ద్వారా అధికారులకు పలు సూచనలు చేశారు. బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా పరిధిలో అక్రమంగా పశువులను రవాణా చేసే అవకాశం ఉన్నందున, పోలీసులు, పశుసంవర్ధక శాఖ అధికారులు సమన్వయంతో పని చేసి జిల్లాలో గోవుల అక్రమ రవాణాను, అక్రమ వదను అరికట్టాలని ఎస్పీ తెలిపారు. కర్ణాటక నుండి గోవుల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు జిల్లా పరిధిలో 2 చెక్‌పోస్ట్‌లను ఏర్పాటు చేశామన్నారు. నారాయణపేటలో జలపూర్ చెక్‌పోస్టు, కృష్ణ పోలీస్ స్టేషన్ పరిధిలో కృష్ణ బ్రిడ్జ్ చెక్‌పోస్ట్ ఏర్పాటు చేశామన్నారు. చెక్‌పోస్టుల దగ్గర పోలీసు, వెటర్నరీ అధికారులు, ఆర్‌టీఓ స్టాఫ్ అందరు కలిసి పకడ్బందీగా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించి గోవుల అక్రమ రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు జిల్లాలోని పశువుల సంతలో కోస్గి, మద్దూర్‌లలో పశువుల రవాణాకు కావాల్సిన అనుమతి పత్రాలు తనిఖీలు నిర్వహించి, అనుమతులు లేని వాటిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలన్నారు. వధశాలకు అనుమతి లేని పశువులను, దూడలు, గోవులను అక్రమంగా రవాణా చేయడం చట్టరీత్యా నేరమని పశువుల వ్యాపారులు ఈ సున్నితమైన అంశాన్ని గమనించాలన్నారు. పశువులను ఒకచోట నుండి మరొక చోటికి తరలించడానికి పశువైద్యాధికారి ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా వెంట ఉండాలన్నారు. పశువుల సంతలో కొనుగోలు చేసిన పశువులను తీసుకొని వస్తున్నట్లయితే వాటిని అమ్మిన వారి వివరాలు, సంబంధిత పశువైద్యాధికారి ధ్రువీకరించిన ఆరోగ్య, రవాణాకు అనుమతి పత్రాలను తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. రవాణా చేస్తున్న సమయంలో పశువులకు ఎలాంటి హాని తలపెట్టిన, హింసించిన, వాహనంలో ఎక్కువ తరలించిన, చట్టప్రకారం తరలిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకునే అధికారం పోలీసులకు, పశుసంవర్ధక శాఖ అధికారులకు ఉంటుంది. జిల్లాలో ఎవరైనా అనుమతులు లేకుండా పశువులను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు దృష్టికి వస్తే సంబంధిత పోలీసులకు, లేదా కంట్రోల్ రూమ్ 8712670399కు సమాచారం అందించాలే తప్ప, స్వయంగా వెళ్లి అక్రమంగా అడ్డుకొని గొడవలు సృష్టించినట్లయితే అట్టి వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామన్నారు. బక్రీద్ పండుగ వరకు సంబంధిత మండలాలలో పోలీస్ అధికారులు పీస్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. బక్రీద్ పండుగను ప్రజలు శాంతియుతంగా జరుపుకోవాలని, చట్టపరమైన నిబంధనలు పాటిస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలీసులకు సహకరించాలని ఎస్పీ కోరారు. జిల్లా ప్రజలకు సంపూర్ణ శాంతి పూర్వకమైన వాతావరణం కల్పించేందుకు శాంతిభద్రతల సమస్యలులేని జిల్లాగా గుర్తింపు పొందడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతతో జిల్లా అభివృద్ధికి తోడ్పడాలన్నారు. కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి మహేష్, ఆర్టిఓ మేఘ గాంధీ, సీఐలు శివ శంకర్, చంద్రశేఖర్, రాజేందర్ రెడ్డి, సోమ నర్సయ్య జిల్లా ఎస్ఐలు, వెటర్నరీ డాక్టర్లు, విశ్వహిందూ పరిషత్ నాయకులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

నవతెలంగాణ-జోగులాంబ గద్వాల

గద్వాల అర్బన్ ఆరోగ్యశాఖ వైద్య సిబ్బందికి సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. ప్రతి ఆశ కార్యకర్త ప్రతి శుక్రవారం డ్రైడే ప్రోగ్రామ్ రోజు ప్రతిఇల్లు సర్వే చేసి అనుమానిత మలేరియా, డెంగ్యూ, చికున్ గునియా, వైరల్ ఫీవర్ మొదలగు వ్యాధులను గుర్తించి జిల్లా ఆస్పత్రికి రెఫర్ చేయాలని సూచించారు. ప్రతి ఆశ కార్యకర్త డ్రైడే రోజు 100 ఇండ్లు సర్వే చేసి, సర్వే అనంతరం రిపోర్టును జిల్లా అధికారులకు పంపించాలని తెలిపారు. అదేవిధంగా, తమ పరిధిలోని ప్రజలకు సీజనల్ వ్యాధులు గురించి అవగాహన కల్పించాలని తెలిపారు. ఇంటి పరిసరాల్లో నీరు నిలవకుండా ఉండేటట్లు చూసుకునే విధంగా కాలనీ వాసులకు అవగాహన కలిగించాలని, అదేవిధంగా నీరు నిలిచిన ప్రాంతంలో, కుంటల్లో ఆయిల్ బాల్స్ వేయాలని తెలిపారు. వారానికి ఒకసారి నీటి నిల్వపాత్రలను, డ్రమ్ములలో, తొట్టిలలో, సిమెంట్ ట్యాంకులలో, ప్లాస్టిక్ కంటైనర్‌లో, ప్లాస్టిక్ బిందెలలో, నీటిని పూర్తిగా తీసి, పారబోసి శుభ్రం చేయాలి. పాకరా పట్టకుండా ఉండేటట్లు చూడాలని ప్రజలకు అవగాహన కలిగించాలి. ఇంటి కిటికీలకు వెంటిలేటర్‌పై, సన్నని జాలీలను బిగించి, దోమలు రాకుండా చూడాలని, చీకటి పడగానే ఇంట్లోకి దోమలు రాకుండా తలుపులు, కిటికీలు మూసుకోవాలని ప్రజలకు అవగాహన కలిగించాలి. కచ్చితంగా ప్రజలందరూ దోమతెరలు వాడేటట్లు అవగాహన కలిగించాలని, అదేవిధంగా ఇంటి పరిసరాలలో కాలువలలో చెత్తను వేయరాదని, దీనివల్ల నీటి నిల్వలు పెరిగి దోమలు పెరుగుతాయని దీని వలన, మలేరియా, డెంగ్యు విష జ్వరాలు వచ్చే అవకాశం ఉందని ప్రజలకు అవగాహన కలిగించాలని తెలిపారు. వాడి పడవేసిన ప్లాస్టిక్ గ్లాసులు, కొబ్బరి బోండాలు చిన్నచిన్న కుండలు, రోలు లాంటి వాటిలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని తెలిపారు. ఇంటి పై కప్పులపై ఉన్న ఓవర్ హెడ్ ట్యాంకులు, సంపులు, నీటి కూలర్స్‌లలో నీరునిల్వ ఉండకుండా, వారానికి ఒకసారి శుభ్రపరచుకోవాలని ప్రజలకు అవగాహన కలిగించాలని తెలిపారు.



ఈ అవగాహన కార్యక్రమానికి అర్బన్ ఆరోగ్య శాఖ వైద్య సిబ్బంది వసుధన్ రెడ్డి, రామకృష్ణుడు, వరలక్ష్మి, సూపర్వైజర్లు, ఆరోగ్య కార్యకర్తలు, కమ్యూనిటీ సూపర్వైజర్లు, ఆశాలు పాల్గొన్నారు.

ఆసరా పెన్షన్లలో అక్రమాలు..

- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.వెంకటేష్

నవతెలంగాణ-ధన్వాడ



గత బీఆర్ఎస్ పదేళ్ల పరిపాలనలో గ్రామస్థాయిలో ఆసరా పెన్షన్ల లబ్ధిదా రులు నిరుపేదలకు వర్తింపజేయకుండా రాజకీయ పలుకుబడిలో భూములున్న వారే గాకుండా లక్షల రూపాయల ఆదాయం ఉన్న వారే లబ్ది పొందుతూ ఉన్నార ని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.వెంకటేష్ ఆరోపించారు. శనివారం మరికల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నారాయణ పేట జిల్లాలోని ప్రతి గ్రామంలో 10 ఎకరాలు భూములు ఉన్న లబ్దిదారులు ఇందులో మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు కూడా పెన్షన్లు తీసుకుంటున్నారని ఆయన ఆరోపించారు. గ్రామాలలో భర్తలు ఉండి కూడా చనిపోయినట్లు ఆడవాళ్ల పెన్షన్లు తీసుకుంటున్నారని ఆయన ఆరోపించారు. జిల్లాలో నేటికీ అనేక గ్రామాలలో నిరుపేదలకు 10శాతం వరకు ముసలివారికి ఆసరా అందడం లేదని ఆయన ఆరోపించారు. గ్రామాలలో వితంతువులు ఒంటరి మహిళలను గుర్తించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆయన విమర్శించారు. గ్రామాలలో అర్హత లేని వారానికి అందజేస్తున్న పింఛన్లను తొలగించి అర్హత ఉన్న వారికి పింఛన్లు అందేలా చూడాలని ఆయన నారాయణపేట జిల్లా కలెక్టర్, మండల ఎంపీడీవో అధికారులను ఆయన కోరుతున్నారు. ఇంతటి కంప్యూటర్ పరిజ్ఞానం పొందిన పలు ప్రభుత్వ కార్యాల యంలో ఉన్న అవినీతి అక్రమాలను అరికట్టలేక అధికారులు చేతులు దులుపుకుంటున్నారని ఆయన ఆరోపించారు. ఇకనైనా నారాయణపేట జిల్లాలోని ప్రతి గ్రామంలో ఉన్న వాళ్లకే పెన్షన్లు అందజేస్తున్నారని, అర్హత ఉన్న పెన్షన్లు రాని వారిని గుర్తించడంలో ప్రభుత్వ అధికారులు విఫలమయ్యారని ఆయన ఆరోపించారు. లేనియెడల సీపీఐ ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళనలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.

ఘనంగా సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ ధరూర్ రవి జన్మదినం

నవతెలంగాణ-ధరూర్

జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ సరితమ్మ క్యాంప్ కార్యాలయంలో టిపిసిసి కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ ధరూర్ రవి జన్మదినం సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకలో జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ, మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్ సమక్షంలో కేక్ కటింగ్ చేయించి, శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ యువతలో ప్రశ్నించే తత్వం పెంపొందించడంతో పాటు యువతకు మార్గదర్శక నిలుస్తూ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఇసాక్, కౌన్సిలర్ నరహరి గౌడ్, నాగేంద్ర యాదవ్, డీటీడీసీ నర్సింహులు, తుమ్మల నర్సింహులు, నాగ శంకర్, మోహన్ రావు, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, జగదీష్, జమ్మిచేడు ఆనంద్, గోపాల్ వర్మ, నంబర్ నర్సింహులు, ఆనంద్ గౌడ్, వెంకటన్న, అచ్చన్న గౌడ్, ఉప్పేరు సుభాస్, చిరు, రాఘవేంద్ర, వడ్డే నర్సింహులు, జమ్మిచేడు రాము, అనంతపురం రాముడు, రవి వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రైవేట్ పాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాలలే ముద్దు

- ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-ఊట్కూర్

ప్రవేట్ పాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాలల్ ముద్దు అని నిల్‌గుర్తి గ్రామ ఎంపీ యూపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం బడిబాట కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని నిల్‌గుర్తిలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ఇంటింటి తిరిగి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇంటింటి తిరిగిన సందర్భంగా 8మంది చిన్నారులకు బడిలో చేర్పించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో కల్పించే సౌకర్యాల గురించి వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సునీత, వెంకటప్ప, సలాం, లియాకత్, పద్మ, సుజాత, శ్రీనివాస్, ఆంజనేయులు పాల్గొన్నారు.



గట్టు : మండల పరిధిలోని బల్గేర గ్రామంలోని ఎంపీపీఎస్ బడిబాట కార్యక్రమంలో భాగంగా బడి బయట ఉన్న పిల్లలను గ్రామంలోని ఇంటింటి బడిబాట కార్యక్రమం నిర్వహించారు. బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి పాఠశాలకు వెళ్లే విధంగా పిల్లలకు తల్లిదండ్రులకు ఆహ్వాన పాఠశాలలో అడ్మిషన్ చేయించారు. కార్యక్రమంలో శేఖర్, విద్యా వాలంటరీ చిరంజీవి, ఎంబీఎఫ్ ఫౌండేషన్ వాలంటరీ బాసు నర్సన్న పాల్గొన్నారు.

'పెన్షనర్స్ భవన నిర్మాణం మంజూరు చేయాలి'



నవతెలంగాణ-మక్తల్

కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం మక్తల్ ఎస్‌టీఓ పరిధిలోని పెన్షనర్స్ సంఘ సమావేశానికి అధ్యక్షుడు విశ్రాంత పీఈటీ బి.గోపాలం అధ్యక్షత వహించి పెన్షనర్స్‌కు గల సమస్యలను పరిష్కరిస్తానని తెలియజేస్తూ, పెన్షనర్స్ అందరూ జూన్ 15 తర్వాత ఈ ఫైలింగ్ చేసుకోవాలని, పాన్ కార్డ్, ఆధార్ కార్డుతో లింకు చేసుకోవాలని, లైఫ్ సర్టిఫికెట్ ఇవ్వని వారు ఎస్టీఓ ఆఫీసులో సమర్పించాలని, పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను ప్రభుత్వము వెంటనే నగదు రూపంలో చెల్లించాలని, అన్ని కార్పొరేట్ హాస్పిటల్‌లో పెన్షనర్స్‌కు నగదు రహిత వైద్య సేవలు అందించాలని, నూతన పీఆర్సీని వెంటనే ప్రకటించాలని, మక్తల్ పెన్షనర్స్ సంఘానికి 300 గజాల స్థలాన్ని భవన నిర్మాణం కొర కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ఈనెలలో జి.మల్లికార్జున్, ఎం.నారాయణరెడ్డి, ఎస్.శ్రీనివాసులు, ఇ.ఆశన్నల జన్మదిన సందర్భంగా వారిని ఘనంగా శాలువలతో సన్మానించి బి.గోపాలం శుభాకాంక్షలు తెలిపారు. ఈనాడు పత్రిక అధినేత రామోజీరావు మరణ సందర్భంగా సభ్యులందరూ రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బి.భాస్కర్, గౌరవ అధ్యక్షుడు బి.సంజన, కోశాధికారి సిద్ధి లింగయ్య, సభ్యులు సయ్యద్ మౌలానా, సుజాత, విద్యావతి, మల్లికార్జున్, తులసప్ప, దేవన్న, సురేందర్, జగదీష్, నరసయ్య, సత్యనారాయణ, లింగయ్య, బసన్న, ఖాదర్ బాషా, అశోక్ సభ్యులు ఉన్నారు.

కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి : ఐఎఫ్‌టీయూ

నవతెలంగాణ-నారాయణపేట

జిల్లా కేంద్రంలోనీ భగత్ సింగ్ భవన్‌లో ఐఎఫ్‌టీయూ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు కిరణ్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య వక్తగా ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.సూర్యం హాజరై మాట్లాడుతూ దేశంలో ఎన్నికల ట్రెండు ముగిసిందని, కానీ కార్మికుల బ్రతుకుల్లో వెలుగులు నింపుతామన్న ప్రభుత్వాలు కార్మిక హక్కులను కాలరాస్తున్నారని, మిషన్ భగీరథ, గ్రామపంచాయతీ, అంగన్వాడీ, ఆశ, మున్సిపల్, మిడ్ డే మీల్స్, వర్కర్స్‌కు కనీస వేతనాలు అమలు కావడం లేదన్నారు. ఎన్నికల పేరుతో కార్మికులకు వేతనాలు పెండింగులో పెట్టడం సరైంది కాదన్నారు. ఓడ ఎక్కకన్న ముందు ఓడ మల్లన్న ఓడ దాటినంక బోడ మల్లన్న అన్న చందంగా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయన్నారు. కార్మిక హక్కులను హరిస్తున్న ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి బి.నరసింహ, జిల్లా ఉపాధ్యక్షులు బోయిన్‌పల్లి రాము, రామాంజనేయులు, జిల్లా నాయకులు డి.నరసింహ, ఈశ్వరయ్య, సుశాంత్, అబ్దుల్లా, పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.